ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Phone: Editorial—72127.
Office—Three Lines—72126

Reg. H. 309.

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుండి

క్లాసిఫైడ్	249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	3—00
కాంట్రాక్టు	250 సెం.మీ. 12 నెలలకు	2—00
కంపెనీ మీటింగులు, కోర్టు నోటీసులు,		4—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	(పర్ ఛార్జీ అదనం)	

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112033

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3—75	4—85	4—90
మూడు నెలలకు	11—00	13—00	14—50
అర్ధ సంవత్సరానికి	21—50	26—50	28—50
సంవత్సరానికి	42—00	50—00	56—00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి: 8 సంచిక 338 * సికిందరాబాద్ 17—9—1968 మంగళవారం * 6 పేజీలు: 12 పైసలు

19వ తేదీ సమ్మెలో పాల్గొనడం లేదని కొన్ని సంఘాల ప్రకటన

సమ్మె నిర్ణయాన్ని పునః పరిశీలించాలని చవాన్ విజ్ఞప్తి

బొంబాయి సెప్టెంబరు 16 (పి.టి.ఐ) సెప్టెంబరు 19వ తేదీనాడు ఒకరోజు సమ్మె చేయాలన్న తమ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగులు పునః పరిశీలించుకోవాలని దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల కోర్కెలకు ప్రభుత్వ సానుభూతితో పరిశీలించగలదని ఆయన హామీ ఇచ్చారు.

విదర్భ ప్రాంతంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నెలకొల్పాలని కోరుతూ సాగుతున్న ఉద్యమం గురించి చర్చించడానికి వీరాసెంబ్లీ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ చవాన్ పై విజ్ఞప్తి చేశారు. సమ్మె జరిగే పక్షంలో పాలనావ్యవస్థ స్తంభించిపోకుండా ప్రభుత్వ చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

గజేంద్రగడ్కర్ కమిషన్

అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనాలు నిర్ణయించడానికి సంబంధించిన అంశాలను పరిశీలన జరుపుతున్నదని అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నదని ఆయన అన్నారు. దాని నివేదిక మార్చిలోగానీ ఏప్రిల్ నెలలోగానీ అందుతుంది.

శ్రీనివ్ మహారాజాకు కొల్హాపూర్ ఘనస్వాగతం

కొల్హాపూర్ సెప్టెంబరు 16 (యు.ఎన్.ఐ) సిక్కిం మహారాజాకు నేడు ఉదయ ఇక్కడి శివాజీ దర్బారులో ఘన స్వాగతమిచ్చారు.

సెనెట్ అధ్యక్షుడు రత్నాకర్ మహాబోధి సంఘ ప్రతినిధులతో సహా పలువురు విద్యార్థులు విమానాశ్రయం వద్ద స్వాగతమిచ్చారు.

సంద్రనేటు లెజిస్లేషన్ కమిటీ సమావేశాలు

హైదరాబాదు సెప్టెంబరు 16 పబ్లిక్ సెక్టు లెజిస్లేషన్ కమిటీ సమావేశాలు సెప్టెంబరు 23, 24వ తేదీలలో శాసన సభా భవనాలలో కమిటీ గదిలో జరుగుతాయి.

సిద్ధం కావాలి: తిరుగులేని కార్యాచరణ సమితి పిలుపు

దేశవ్యాప్తంగా కీలక కార్యాగారాల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు

న్యూఢిల్లీ సెప్టెంబరు 16 (యు.ఎన్.ఐ) ఉద్యోగులు సెప్టెంబరు 19వ తేదీన సమ్మె జరిపే పక్షంలో దేశమంతటా ముఖ్యమైన కీలకమైన కార్యాలయాలు, యంత్రాగారాలను రక్షించడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కేంద్రప్రభుత్వం ఆదేశించింది.

సమ్మె కాలంలో తంతి తపాలా శాఖ రైల్వేలు విమానాశ్రయాలు ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర సచివాలయం, ఆయుధోత్పత్తి కర్మాగారాలు మొదలైన వాటికి తగిన ఏర్పాట్లు జరుగుతాయి.

అవాంఛనీయ సంఘటనలు జరిగే పక్షంలో సివిల్ అధికారులు కోరిన పక్షంలో వారికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని స్థానిక సైనిక అధికారులకు ఇదివరకే ఉత్తర్వులు జారీ అయినాయి.

బొంబాయిలో నిషేధాజ్ఞలు

బొంబాయి నగరంలో సెప్టెంబరు 17వ తేదీ ఉదయం 11 నుండి సభలు సమావేశాలు ఊరేగింపులను నిషేధిస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కేరళకు వెయ్యిమంది కేంద్ర రిజర్వు పోలీసుల పయనం

కేరళ రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల రక్షణకు వెయ్యిమంది కేంద్ర రిజర్వు పోలీసులు వస్తున్నట్లు (త్రివేండ్రం) సమాచారం అందింది. ఈ పోలీసులు రాష్ట్ర పోలీసులతో కలిసి పనిచేస్తారు. ఆ వార్తను ఇక్కడ కూడా ధృవీకరిస్తున్నారు.

కలకత్తాలో కేంద్ర, రాష్ట్ర అధికారుల చర్చలు

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో నిన్న కొన్ని సాగిన గురించి ప్రధానమైన యంత్రాగారాల రక్షణ గురించి నేడు కలకత్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చర్చించారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తంతి, తపాలా శాఖ ఏర్పాట్లు

సెప్టెంబరు 19వ తేదీన సమ్మె జరిగే పక్షంలో తంతి, తపాలా శాఖల కార్యాలయాలలో మామూలు పనులన్నీ సాధ్యమైనంత వరకు యథాతథంగా కొనసాగించేందుకు ఈ శాఖ సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేస్తున్నది.

అత్యవసరమైన ఉత్తరాలను మాత్రమే ప్రధాన తపాలా కార్యాలయాలలోనూ ఆర్.ఎం.ఎస్. కార్యాలయాలలోనూ ఫోను చేయాలని నీరు లలో ఉంచే తపాలా పెట్టెలలో వేయరాదని తంతి తపాలా శాఖ డైరెక్టర్ జనరల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉత్తరాలు ఇవాల్టికి బట్వాడా, పార్సెల్ బుక్కింగులు స్థానిక అధికారులు ప్రకటించిన కేంద్రాలకు వెళ్ళి సమ ఉత్తరాలను అందుకోవాలని కూడా ఆయన అన్నారు.

తపాలా కార్యాలయాలలోని కౌంటర్లు మూసి ఉన్నా అత్యవసరమైన వారు తమ ట్రంకాల్స్ చేయవలెనని లోకల్ టెలిఫోను కూడా అత్యవసరమైతేనే చేయాలని ఆయన కోరారు.

నిర్ణయం మారదు: కేంద్ర కార్యాచరణ సమితి ప్రకటన

సమ్మె జరిపేటన్న నిర్ణయంలో మార్పేమీ లేదని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి నేడు ప్రకటించింది.

వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొనే దానికి గల అంగీకృత

(మిగతా 4వ పేజీలో)

రైల్వే సిబ్బంది దృఢ నిశ్చయం

ప్రభుత్వం ఆర్డినెన్సుల ద్వారా నిషేధాజ్ఞలు జారీ చేసినప్పటికీ ఈ నెల 19వ తేదీ నాడు సమ్మె చేయాలని రైల్వే సిబ్బంది దృఢ నిశ్చయంతో ఉన్నట్టు గోల్డెన్ రాక్ వద్ద జరిగిన రైల్వే ఉద్యోగుల సభలో వర్కర్స్ యూనియన్ హిందీ వక్తలు చెప్పారు. సభకు అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి హైదరాబాదులో ప్రకటించారు.

పెద్ద పేర్కొన్న కేంద్రాలలో సెక్యూ బహిరంగసభలలో శ్రీ గిరి ప్రసంగించారు.

19న ఒక్కరోజు జరిగే ఈ సమ్మెపట్ల ఎన్.ఎఫ్.ఐ.ఆర్. వైఖరిని విమర్శిస్తూ మహోద్యమంలో శక్తిని ప్రదర్శించే అవకాశం పోగొట్టుకున్నదని ఆయన అన్నారు.

సమ్మె అత్యంత విజయవంతం చేయటానికి రైల్వే సిబ్బంది తోటి కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికైనా మించిపోలేదని సమ్మెలను నిషేధిస్తూ జారీచేసిన ఆర్డినెన్సులను ఉపసంహరించుకొని సిబ్బంది కోర్కెలను మధ్యవర్తి పరిష్కారానికి నివేదించడం ద్వారా సమ్మెను నివారించవలసిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

సంయుక్త కార్యాచరణ సమితి నగరశాఖ ప్రకటన

ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసినా ఈ నెల 19వ తేదీన చేయ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వోద్యోగుల దృఢ నిర్ణయమని నగరంలోని కేంద్రప్రభుత్వ సిబ్బంది సమష్టి కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ యం. శాంతయ్య నేడు ప్రకటించారు.

సిబ్బంది కోర్కెల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఐ.ఎన్.టి.యు.సి. తీర్మానం

19వ తేదీ సమ్మెను బలపరచరాదని నిశ్చయం

ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధి
హైదరాబాదు సెప్టెంబరు 16

కనీసావసరాల ప్రాతిపదికగా వేతనాలు నిర్ణయించాలనే కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెను మధ్యవర్తి పరిష్కారానికి పంపే అవకాశం లేదంటూ కేంద్ర ప్రభుత్వ చేసిన ప్రకటన చేయడాన్ని ఖండిస్తూ ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర శాఖ నిన్న తీర్మానించినది.

కార్యవర్గ సమావేశానికి శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. కార్మిక మంత్రి శ్రీ కె.వి. నారాయణ రెడ్డి, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు కూడా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలు 19వ తేదీ సమ్మె నిర్ణయం దానిపై కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరి గూర్చి ప్రస్తావిస్తూ ఈ వివాదంలో ఒక పక్షమైన కేంద్రప్రభుత్వ తనంతటతానుగా న్యాయనిర్ణేత వైఖరి అవలంబించజాలదని తీర్మానంలో పేర్కొన్నారు. ఇదే వైఖరి అవలంబించిన కేంద్రప్రభుత్వ పట్టుబట్టినట్లైతే అది సమ వ్యతిరేక శక్తులు దేశ వ్యతిరేక శక్తుల పరిస్థితిని స్వప్రయోజనాలకు వినియోగించుకోనడానికి మాత్రమే దోహదం చేయగలదని ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర శాఖ అభిప్రాయపడింది.

కనీసావసరాల ప్రాతిపదికపై వేతనాలు కోరడం వల్ల అది అల్పాదాయ వర్గాలకే లాభం చేకూరుస్తుందని, అన్ని వర్గాల ఉద్యోగులకు వేతనాలు పెంచవలసిన అవసరం ఇప్పుడు ఏర్పడినదని. అందువల్ల సిబ్బంది కోర్కెలు సమగ్రంగా లేవని కారణంగా యీ సమ్మెను ఐ.ఎన్.టి.యు.సి. బలపరచజాలదని వివరించారు.

మూడవవేతన సంఘాన్ని ఎప్పుడో నియమించవలసిఉన్నది పైగా జీవన ప్రమాణసూచీ ఆధారంగా కేంద్రసిబ్బంది కరవుభత్యం పెంచవలసిఉన్నది. ప్రభుత్వము తక్షణం ఇందుకు చర్యలు గైకొనాలని పేర్కొన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్రశాఖ అధ్యక్షులు, శాసనసభ్యుడు శ్రీ జి. సంజీవరెడ్డి నేడు విలేఖరులతో మాట్లాడుతూ, కార్యవర్గ నిర్ణయాలను వివరించారు. భారత జాతీయ రక్షణ కార్మిక సమాఖ్య, ఇండియన్ రైల్వేమెన్ జాతీయ సమాఖ్యచేసిన విజ్ఞప్తులను కోర్కెలను బలపరుస్తూ ప్రభుత్వం యీ న్యాయమైన కోర్కెలను అంగీకరించని పక్షంలో కార్మికులు సమ్మె చేయడం న్యాయసమ్మతమే కాగలదని ఐ.ఎన్.టి.యు.సి. అభిప్రాయపడింది.

19వ తేదీ ఒకరోజు సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్సు జారీచేసి సమ్మెలో పాల్గొనే కార్మికులను శిక్షించాలని కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటన సమర్థనీయం కాదని శ్రీ సంజీవరెడ్డి ఖండించారు.

రాష్ట్రంలో ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ సమాఖ్య నిర్వాహకులు శ్రీ వెంకట జనార్దనరావు శ్రీ పి. యం. నాయుడు యథార్థం. ప్రజలకు నేడు ఉద్దేశించారు. ఐ.ఎన్.టి.యు.సి. నియమావళికి విరుద్ధంగా దీనివల్ల కార్మిక వర్గంలో సామరస్యానికి భంగం కలిగి రాదని ఫలితంగా క్రమశిక్షణ లోపించగలదని ఆయన వివరించారు.

బోనస్ చట్టంలో లోపాలను తొలగిస్తూ చట్టాన్ని సవరించాలని రాష్ట్రశాఖ తీర్మానించినట్టు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

వేజ్‌బోర్డు సిఫార్సులను శీఘ్రంగా అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వర్గం అభిప్రాయపడింది. వేజ్‌బోర్డుల సిఫార్సుల అమలులో ఎదురౌతున్న జాప్యాన్ని విమర్శిస్తూ, సిఫార్సులను అమలు చేయక ఈ మొండికేసే యజమానుల వైఖరిని ఖండిస్తూ వీరి చర్య చట్ట విరుద్ధం చేయడం ఒక మార్గమని కార్యవర్గం పేర్కొన్నది.

ఫెడ్ యూనియన్ల గుర్తింపుకు ఓటింగ్ జరిపే పద్ధతిని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు.

ఆజమ్‌జాహీమిల్లు వ్యవహారాలు పరిశీలిస్తున్న మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు తక్షణం ప్రకటించాలని కార్యవర్గం కోరినది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలను పరిశీలించి పరిష్కార మార్గాలు సూచించడానికై కార్మిక మంత్రి అధ్యక్షతన ఒక సంఘాన్ని తక్షణం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఫెడ్ యూనియన్లను బలపరచవలసిన ఆవశ్యకతను వివరించారు.

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ కొందరు ఐ. ఎన్. టి. యు. సి. నాయకుల వైఖరిని ఖండించారు. ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర సిబ్బంది సమ్మె చేయడం అంతమంచిది కాదని అన్నారు.

వార్తా పత్రికల సిబ్బంది సమ్మెను శ్రీ సంజీవరెడ్డి బలపరిచారు. వేజ్ సిఫార్సులు అమలు చేయని మానేజిమెంట్లను ప్రాసిక్యూట్ చేయాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

హోదీ ప్రకటనపై కొల్హాట్కర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ సెప్టెంబరు 16 (పి.టి.ఐ)

పత్రికా సిబ్బంది వేజ్‌బోర్డు సిఫార్సులు అమలు జరపకపోవడం వల్ల ఉత్పన్నమైన వివాదాన్ని న్యాయ విచారణకు నివేదించడానికి ఏ వర్గానికైనా చర్చల ద్వారా పరిష్కరించుకునే పద్ధతి వలె యాజమాన్య వర్గాల స్వతంత్రతను పెంచడమే అవుతుందని భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. వై. కొల్హాట్కర్ విమర్శించారు.

వేజ్‌బోర్డు నియామకం అనవసరమైతే అప్పటికే నివేదిక చేయడానికి మరో వేతనాల నిర్ణయ యంత్రాంగాన్ని ఒక తమ పాత మార్గం చేపట్టడం తగదని ఆయన ఉద్ఘాటించారు.

ఆ వివాదాన్ని న్యాయవిచారణకు నివేదించవలసి రావచ్చునని కేంద్ర కార్మిక మంత్రి హాథీ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ కొల్హాట్కర్ పై విధంగా విమర్శించారు.

కేరళ 50 కార్మిక సంఘాల సంఘీభావ ప్రదర్శన

వేతన సంఘీభావ ప్రదర్శన

ఎర్నాకుళం సెప్టెంబరు 16 పి.టి.ఐ) కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఈ నెల 19వ తేదీన జరపనున్న సమ్మెకు మద్దతుగా 50 కార్మిక సంఘాలు తమ సంఘీభావ ప్రదర్శన జరిపారు.

కేరళలోని అనేక ఉద్యోగ ప్రతినిధుల సంయుక్త సమావేశం నిన్న జరిగింది. ఈ నెల 19న జరిగే సమ్మెకు మద్దతుగా ప్రదర్శన జరిపి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంఘీభావం ప్రకటించాలని గ్రామీణ కార్మికులకు ఆ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 19 తేదీనాటి అంతకముందు ఒక గంటసేపు లాంఛనప్రాయంగా సమ్మెకూడా జరిపారు. సమావేశం నిరయించింది. అనేక యూనియన్లు ఐ.ఎన్.టి.యు.సి. యు.టి.యు.సి. అనుబంధమైనవి.

కేరళ కార్మికవిధానాల అధ్యక్షుడూ యు.టి.యు.సి. నాయకుడు అయిన శ్రీ కె. కుమారపిళ్ళే అధ్యక్షత వహించారు.

కేంద్రంలో 16 మంది కేబినెట్ హోదాకల మంత్రులు

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు: ప్రధాని శాఖల నిర్వహణ బాధ్యత పట్టరాదని సలహా

న్యూఢిల్లీ సెప్టెంబరు 16 (పి.టి.ఐ) కేంద్ర మంత్రిమండలిలో కేబినెట్ మంత్రుల సంఖ్య 16 కు మించరాదని, పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసింది.

మంత్రిమండలి పెద్దదిగా కాక సమర్థవంతంగా పరిపాలన కొనసాగించే విధంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. ప్రయోజనాత్మకంగా పనిచేయడానికి ఇది తప్పనిసరి అని సంస్కరణల సంఘం పేర్కొన్నది.

ప్రధాని ఏ శాఖ మంత్రిత్వ బాధ్యతలూ తీసుకోరాదని మంత్రివర్గానికి నాయకుడుగా అన్ని మంత్రివర్గ శాఖలమధ్య సమన్వయం సాధించాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, అది పనిచేసే తీరుపై సంస్కరణల సంఘం నివేదికను సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య నేడు ప్రధానికి సమర్పించారు.

ఉన్నతాధికార అధ్యయన బృందం సిఫార్సుల ఆధారంగా సంస్కరణల సంఘం ఈ నివేదిక తయారుచేసినది.

మంత్రులు సహాయమంత్రులు ఉపమంత్రులు అందరూ కలిసి మొత్తం 40 మంది ఉండాలని ఎట్టి పరిస్థితిలోను మంత్రిమండలి సంఖ్య 45 కు మించరాదని కూడా సంస్కరణల సంఘం సూచించినది.

మంత్రిమండలిలో క్యాబినెట్ సహాయ మంత్రులు ఉపమంత్రులు అనే మూడు రకాల హోదాలను ప్రస్తుత పద్ధతిలోనే కొనసాగించాలని సూచించారు.

శ్రీ హనుమంతయ్య నివేదికతో ఇతర ప్రధానికి ఒక లేఖ ప్రాసూ క్యాబినెట్ మంత్రుల సంఖ్య విషయంలో అధ్యక్షులు ఆయా సంస్కరణల సంఘం సభ్యులు దేశంలో ఆయన గౌరవ ప్రతిపక్షులు పరాజితులు ఆ విషయంలో మంత్రిత్వ కార్యాలయ మొదలైన వాటిపై న్యాయమైన ఆధారపడిన దానిని మంత్రుల సంఖ్యలో ఇతర అనవసర విషయాలు పరిశీలనకు రాజాలదని, అవసరమైన విషయాలు గురించి ఇంతకు ముందు చెప్పినట్లు గౌరవ సమర్థత దిగజారిపోరాదని హెచ్చరించారు.

ఉపమంత్రి, సహాయమంత్రి పదవులను కొనసాగించాలని అయితే పార్లమెంటరీ కార్యదర్శి పదవిని రద్దుచేయాలని సూచించారు (ప్రస్తుతం యీ పదవి అమలులో లేదు).

పరిపాలనా వ్యవహారాలలో ప్రధానికి సహాయంగా ఉండటానికై ఉప ప్రధాని పదవి కొనసాగించాలని. దీని

(మిగతా 4వ పేజీలో)

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశాలు

హైదరాబాదు సెప్టెంబరు 16 పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశాలు సెప్టెంబరు 18, 19, 20, 21 వ తేదీలలో హైదరాబాదులో శాసనసభా భవనాలలోని కమిటీగదిలో జరుగుతాయి.

టోకుధరల సూచీ అకస్మాత్తుగా పెరుగుదల

న్యూఢిల్లీ సెప్టెంబరు 16 (యు.ఎన్.ఐ) గత నవ వారము రోజులుగా టోకుధరల సూచీ తగ్గుతూ వచ్చిన సామాన్య ధరల సూచీ మళ్ళీ గత మార్చి నుండి పెరుగుదలను సూచిస్తున్నది.

టోకుధరల సూచీ ఈ పెరుగుదలను స్పష్టంగా చూపుతున్నది.

ధరల పెరుగుదలకు పరిదలు కొన్ని కారణాలు చూపుతున్నారు. ఆహారధరలు, మాత్రమే పెరిగినవి. పారిశ్రామిక ముడిపదార్థాలు, ప్రాథమిక ఆహారేతర పదార్థాల ధరలు కూడా పెరిగాయి.

టోకుధరలసూచీ గత సంవత్సరం అక్టోబరులో 221 ఉండగా ఈ సంవత్సరం మార్చి నాటికి 198.6 అయింది. అప్పటి నుండి పెరిగి 206 వరకు చేరుకుని ఆగస్టు నాటికి 205.6 పైన స్థిరమైనది. కాని గతమాసం ఒక్కసారి 210.6 కు చేరుకున్నది. అంతా పెరిగినా గత సంవత్సరం కన్న తక్కువే. గత సంవత్సరం సూచి 219.5.

పత్రికా సిబ్బంది వివాదం న్యాయ పరిష్కారానికి నివేదిస్తూ త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 (పి.టి.ఐ) సమ్మె సాగిస్తున్న వార్తాపత్రికల జర్నలిస్టేతర సిబ్బందికి మేనేజిమెంటుకూ వేజ్‌బోర్డు సిఫార్సుల అమలు విషయంలో గల వివాదాన్ని న్యాయ పరిష్కారానికి నివేదిస్తూ ప్రభుత్వ ఒకటి రెండు రోజులలో ఉత్తర్వు చేయబోతున్నది.

ప్రస్తుత వేతనాలలో కొంత వేతనాలలోగల వ్యత్యాసంలో 75 శాతం చెల్లింపు జరగాలని తాను సూచించానని మేనేజిమెంట్లు కూడా ఇందుకు అంగీకరించాలని వారినుండి తనకు హామీ లభించాలని ఉన్నదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. యల్. హాథీ పి.టి.ఐ విలేకరికి చెప్పారు.

మేనేజిమెంట్లు సిబ్బంది తక్షణం చర్చలు సాగించడానికి అవకాశం లేకపోలేదని అయితే తాను మాత్రం విజయవంతం కాగలదని ఆయన అన్నారు.

వివాదాన్ని న్యాయ పరిష్కారానికి పంపడం తో సమ్మె విరమణ జరుగవచ్చునని ఆయన ఆశాభావం ప్రకటించారు.

పత్రికా సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కొల్హాట్కర్ ప్రభుత్వ నిర్ణయంపై వ్యాఖ్యానించ నిరాకరించారు. కొన్నిటి ప్రతినిధులతో మాటాడే దేమీ లేదని న్యాయ పరిష్కార వివేది చూచిన ప్రభుత్వ నిర్ణయాన్ని తాము ఆమోదించాలా వద్దా పత్రికా యజమానులవర్గం ప్రతినిధి ప్రక్కన ప్రకటించారు. వేతనాలలో 75 శాతం చెల్లింపునకు తాము న్యాయ పరిష్కార అవార్డు వచ్చినప్పటికీ కూడా భాయ గావించి ఉండగలమని ఆయన హామీ ఇచ్చారు.

చైనాతో తెగతెంపులకై ప్రభుత్వానికి 125 మంది ఎమ్. పి.ల విజ్ఞప్తి

తైవాన్‌తో దౌత్యసంబంధాల ఏర్పాటుకు సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 పి.టి.ఐ) కమ్యూనిస్టు చైనాతో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని, ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రాతినిధ్యాన్ని బలపర్చడం మానివేసి తైవాన్ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందని కోరుతూ 125 మంది కమ్యూనిస్టేతర పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"సమితిలో చైనా సభ్యత్వానికి వ్యతిరేకమైన కమిటీ" ఈ ప్రకటనను సమర్పణకు నిర్దుడింది. కాంగ్రెస్ సభ్యులు శ్రీ సి. పాండే, సాధారణ కేంద్ర పాలన తీర్మానాలు చేసినట్టు పేర్కొన్నది.

విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారిలో ముఖ్యులు:— శ్రీ ఎన్.జి. రంగా, ఎ.బి. వాజపేయి, రామ్ సేవక్ యాదవ్ హేమ్‌బారువా, జి.ఆర్.ఓవాయిసీ ఎన్.జి. గోరే, బాల్‌రాజ్ మధోక్, జి. పి. సోమసుందరం, సత్య నారాయణ సిన్హా, ప్రకాశ్ వీర శాస్త్రి, బుల్ గంగాధర్ చౌధరిల్ నేతి ప్రసాద్ ఎస్. ఎస్. పి. ఎస్. పి., బి. కె. పి., అకాలీ, రిపబ్లిక్, హిందూ మహాసభ ప్రతినిధులు ఉన్నారు.

చైనాతో దౌత్య సంబంధాల కొనసాగింపు మన జాతీయగౌరవానికి భంగకరమని ఆ ప్రకటన పేర్కొంటున్నది.

సమితిలో చైనా ప్రాతినిధ్యాన్ని బలపరచడం మన జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఆత్మహత్యా సదృశమని ఆ ప్రకటన పేర్కొంటున్నది.

తైవాన్‌తో దౌత్యసంబంధాల ఏర్పాటు శ్రేయస్కరమని ఈ ప్రకటన సూచించింది.

నాగపూర్ మున్సిపల్ ఎన్నికల వాయిదాపట్ల జనసంఘ్ నిరసన

ఆందోళన సందర్భంలో 64 మంది అరెస్టు

నాగపూర్, సెప్టెంబరు 16 (పి.టి.ఐ) నాగపూర్ కార్పొరేషన్ ఎన్నికలను వాయిదా వేయడంపట్ల నిరసనగా జనసంఘ్ జరుపుతున్న ఆందోళనలో భాగంగా నిషేధాజ్ఞలను ధిక్కరించి సమావేశమైన పదిమందిని జనసంఘ్ నగర లీడర్లను ఉరేగింపును ప్రారంభిస్తున్న దుకాణాలను పూర్తిగా మధ్యప్రాంత శాఖ అధ్యక్షుడు శ్రీ ఆర్. కె. గజేల్ ను నిన్న పోలీసులు నిర్బంధించారు.

ఆందోళనలో ఇంతవరకు 64 మంది జనసంఘ్ వలంటీర్లు అరెస్టయినారు.

న్యూ బాంబే కట్ పీసులు
తాజ్ మహల్ హోటల్ వద్ద నారాయణగూడ సర్కిల్
కొత్త షోరూమ్
కొత్త రకాలు
కొత్త నమూనాలు
కొత్త ఎంపికలు
చాలా సరసమైన ధరలు

పురుషులకు
టెరిలిన్—కాటన్
ఊలెన్—టెరిలైజ్
టు × టు—వాష్ అండ్ వేర్
టెరికాటన్—గ్వాలియర్
బుష్‌షర్టులు ప్యాంటులకు
సూటింగ్ కట్ పీసులు

స్త్రీలకు
చేనేత మిల్లు చీరెలు
జాకెట్ పీసులు
అన్నిరకాల స్త్రీలు ధరించునవే

గీతా కట్‌పీసులు

ఆర్. పెంటోజి — చిక్కడపల్లి
ఆర్. పెంటోజి — సుల్తాన్ బజార్
ఆర్. పెంటోజి — పత్తర్‌గట్టిలో ఎస్సు కొండి

(B.A.P.)

ఆంధ్రభూమి

మంగళవారం, 17 సెప్టెంబరు 1968

సాంకేతిక విద్యావంతులు: నిరుద్యోగసమస్య

చిన్నతరహా పరిశ్రమలు లఘుపరిశ్రమలు, మధ్యతరగతికి చెందినవి భారీ పరిశ్రమలు— యిన్నివిధాలుగా దేశంలోని పారిశ్రామికరంగాన్ని కేంద్రప్రభుత్వం ప్రణాళికాసంఘం - విభజించాయి విభజన స్థూలంగాచేసినతర్వాత, "ఉపవిభజనల"నైతం ఉండవచ్చు అనాదినుండీ భారతీయులు వర్గీకరణలో సిద్ధహస్తులనీ శృంగారశాస్త్రంలో అష్టవిధనాయికల నుండి అనతమైన కులాల ఏర్పాటు వరకూ అన్నింటినీ అందరనూ "పోపులపెట్టె" అరలలో పడవే స్తేతప్ప భారతీయులకు తృప్తిఉ డదనీ అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన సాంఘికశాస్త్ర పరిశోధకుడొకాయన [అమెరికన్] దృష్టాంతాలతోసహా వివరించారు

పరిశ్రమలను వర్గీకరించడం ఆధునిక యంత్రయుగ నాగరికతలో అనివార్యం.

నాల్గవ ప్రణాళికలో లఘుపరిశ్రమల అభివృద్ధికి 250 కోట్ల రూపాయలను ప్రత్యేకంగా కేటాయించినట్లు కేంద్రప్రభుత్వం వంకల్పించింది

ఆ మేరకు కేంద్రనిర యం కిర్కించదగినదే నాల్గవ ప్రణాలిక ఎక్కడున్నదీ? చిన్నతరహా పరిశ్రమలకు నిర్దిష్టమైన నిర్వచనం ఉన్నదా? —మొదలగు ప్రశ్నలకు సమాధానాలను నిడివిమీద ఆలోచించవచ్చును. ముఖ్యమైనది సంకల్పం దేనికైనా, ఓక్కప్రథమం సంకల్పం అవసరం వెన్వెంటనే వదనక్ వంకయాలను వెలువరించడం భావ్యంకాదు

మన రాష్ట్రరాజధానిలో చిన్నతరహా "స్నాతకోత్సవం" వంటిది మొన్న జరిగింది ఇంజనీరింగ్ పట్టభద్రులకూ, ఏదో ఒక సాంకేతికశాస్త్రంలో "డిప్లొమా" పొందినవారికీ తిరిగి అధ్యయనతరగతులను, లేదా శిక్షణను ఒకానొక సంస్థ ఉదారంగా ఏర్పాటుచేసి శిక్షణలో విజయం పొందినవారికి "సర్టిఫికేట్లను" అందించింది శిక్షణ, అధ్యయనం పునశ్చరణ- మొదలైనపదాలు యీ సందర్భంలో సరియైన అర్ధస్ఫూర్తి నివ్వవు

సాంకేతికవిద్య ముగించినపిమ్మట, ఆ యువకులు ఉద్యోగాలవేటలో నిమగ్నులుకాకుండా స్వయంశక్తిపై ఆధారపడి "చిన్నతరహా" పరిశ్రమలను తమకుతామై ప్రారంభించి జీవికను సర్పరచుకోగల్గే అవకాశాల పరిశీలన, అన్వేషణలలో శిక్షణ పొందారు అభ్యసించినది ఎంతవరకూఅవగాహన చేసుకున్నారో నిర్ధారించడానికి పరీక్ష జరిగిఉండాలి. లేకపోతే విజేతలకు సర్టిఫికేట్ల ప్రదానం ఉండదు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ, మంత్రి శ్రీ గురుమూర్తిగారు కొన్ని హితోక్తులను చెప్పారు. సాంకేతికవిద్య నభ్యసించిన కారణంరకూ ప్రభుత ం ఉద్యోగాలనుఇవ్వగల్గేపరిస్థితి నేడు లేదన్నారు, చేతిలో విద్యానైపుణ్యం ఉన్నవారు "చిన్నతరహా" పరిశ్రమలను సాపించుకొని స్వతంత్ర జీవనోపాధిని కల్పించుకోవాలన్నారు

ఇతరములైన స్థితిగతులను, యధార్ధాలను, విద్యావిధానంలోని లోపాలను,- విస్మరిస్తే మంత్రిగారి హితోక్తి శ్లాఘనీయమైనది సాంకేతికంగా బ్రహ్మాండమైన ప్రగతిని సాధించిన సంపన్న దేశాల సాంఘిక పరిసితులు యిక్కడకూడా రావాలని మంత్రిగారి అభిలాష

అవశ్యం రావలసినదే ప్రగతికి అదే గీటురాయి.

ఐతే- తక్కిన సాంఘిక పరిస్థితులన్నీ మృగ్యమైనప్పుడు, హితోక్తిని పాటించి. కనీసపు విజయాన్నైనా సాధించడం మన సాంకేతిక విద్యావంతులకు అసాధ్యం.

మొదటి అవరోధం మన విద్యావిధానంలోని లోపం. ఇంజనీరింగు పట్టభద్రుడినినైతం అది నిస్సాయుడిని చేస్తుంది ఇంజనీరింగు కళాశాలలో ప్రవేశాన్ని సాధించడంనుండి అపసవ్యపద్ధతి ప్రారంభమవుతుంది అభినివేశం ప్రతిభ, ఉన్న యువకులకు ప్రవేశం దానంతటదే లభిస్తుందా? పద్మవ్యూహంవంటి నిబంధనలను ప్రభుత్వమే పర్చరచింది "వెనుకబడిన కులాల"కు ముందుబడిన కులాలకు, ప్రాంతీయ నివాసులకు, సిఫార్సులు తెచ్చుకోగల్గేవారికి— వేర్వేరు ప్రమాణాలున్నాయి ప్రతిత్వప్పుడు విధానానికి సాంఘికన్యాయమనే బురఖా తొడగడం పాలకవర్గానికి వెన్నతోపెట్టిన విద్య.

అభినివేశం ప్రతిభ, ఉన్నతప్రమాణాలు —వీటితో యీపణ్మాత్రం సంబంధంలేని "రూల్సు" ప్రకారం ఎంపికైన వారందరూ ప్రవేశాన్ని సాధించి అవే సూత్రాల సహాయంతో పట్టభద్రులైనట్లు పట్టాలు తీసుకుని సంఘంలోకి వస్తారు

సాంఘిక న్యాయ మూలసూత్రాలను విచిత్రంగా అమలు జరుపుతున్న ప్రభుత్వం, ఎటువంటి సాంకేతికవిద్యను ప్రోత్సహిస్తున్నదీ?

రెండవలోపం ప్రాక్టికల్ శిక్షణకన్న "థియరీ"కి ఎక్కువ ప్రాముఖ్యమివ్వడం ప్రాక్టికల్ శిక్షణను కూలంకషంగా యివ్వడానికి కావలసిన సాధనసంపత్తి విశ్వవిద్యాలయాలలో కొరవడింది నామమాత్రపు "ప్రాక్టికల్" శిక్షణతో ఘటీయం వేసిన థియరీలతో పటభద్రుడైన ఇంజనీర్ యువకుడు సంఘంలోకి వచ్చాక, ప్రభుత్వపు కార్యాలయాలలో కాలక్షేపం చేయాలని కోరుకుంటాడుగాని, స్వశక్తిపై ఆధారపడి ఉత్పత్తిరంగంలో ప్రవేశి చాలని అభిలషించడు

ఇంకనూ- వైవిధ్యంగల పారిశ్రామిక ప్రాతిపదిక సంఘంలో ఉండాలిగదా? మన సంఘం ఇంకా పారిశ్రామిక దృక్పధాన్ని అలవర్చుకోలేదు "ప్రాక్టికల్" అనుభవం లేని ఇంజనీరు ఏం చెయ్యాలి? "చిన్నతరహా" పరిశ్రమలనగా ఎటువంటివి?

ఏనియోగవస్తువులను ఉత్పత్తి చెయ్యాలి? "క్యాపిటల్" వస్తువులను ఉత్పత్తిచెయ్యాలా? ఎలాంటివస్తువులకు "మార్కెట్" ఉన్నది? [illegible] పరిశోధన జరగలేదు. అంతేగాక, యువకుడైన ఇంజనీరు సాహసించి రంగంలోకి దిగినా, అడుగడుగునా అవరోధాలు ఎదురవుతాయి.

ఒకానొక వస్తువును ఉత్పత్తిచేయడం, దానిని విజయవంతంగా మార్కెటులో ప్రవేశపెట్టి విక్రయించి లాభాలార్జించడం— రెండూ వేర్వేరుప్రతిభలు, మాటవరుసకు గుండు సూదులను ఉత్పత్తిచేసినా, విక్రయించడమనేది పెద్ద సమస్య సాంకేతిక విజ్ఞానంతోపాటు వ్యాపారనైపుణ్యం ఉండాలి. లేకపోతే చేతులు కాల్చుకోవలసివస్తుంది మన విపణివీధి విలువలకు తట్టుకోగల్గాలి ప్రోత్సాహం, సహకారం. లభించవు

స్టేట్ బ్యాంక్ వంటి బ్యాంకింగుసంస్థలు పెట్టుబడిధనాన్ని యివ్వవచ్చును. కాని, వ్యాపారపు కిటుకులను నేర్పగలవా? ముడిపదార్ధాల సేకరణలో సహాయం చేయగలవా? అనుభవం లేకపోతే విపణివీధి సుడిగుండాలలోపడి యువ ఇంజనీరు గిలగిలలాడవలసివస్తుంది

సాంకేతిక నిపుణులకు సహాయం చేయాలంటే రాష్ట్రప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమల రంగాన్ని సర్వేచేసి సరియైన సలహాల నివ్వగల్గాలి ముడిపదార్ధాల సేకరణలో తుణతుణం తోడ్పడాలి. ఉత్పత్తియైన వస్తువులకు మార్కెట్ చూపించాలి ఇవన్నీ చేయగల్గాలంటే ప్రభుత్వానికే ముందు అనుభవం ఉండాలి పరిశ్రమల డిపార్ట్మెంటులో కొత్త విభాగాన్ని తెరిచి ఇటు సాంకేతికానుభవం, అటు వ్యాపారానుభవం ఉన్నవారిని అందులో నియమించి, యువ ఇంజనీరకు తోడ్పడేటట్లు చూడాలి.

తమ నిర్వహణలో ఉన్న పరిశ్రమలనే సరిగా నిర్వహించలేక, ఆర్ధికంగా నష్టాన్ని భరిస్తున్న ప్రభుత్వం, సాంకేతిక విద్యావంతుల సహాయానికి రాగల్గడం అసంభావ్యం జేంగసరాలు వస్తూత్పత్తి వివరాలు కావలసిన సాంకేతిక నిపుణుల సంఖ్య — మొదలైన ముఖ్యాంశాల గురించి ఎటువంటి అవగాహనా లేకండా, ముమ్మరంగా సాంకేతిక కళాశాలలు [స్థానిక రాజకీయాల ఒత్తిడులవల్ల] స్థాపించిన ప్రభుత్వం ఇప్పుడు ఇంజనీర నిరుద్యోగ సమస్య ఎదురయేసరికి పరిష్కారమార్గం తోచని స్థితిలో పడింది. పారిశ్రామికంగా, సాంకేతికంగా, బ్రహ్మాండమైన ప్రాతిపదిక గలిగిన సంపన్న దేశాల ప్రగతిని అనుసరించవలసిందని ఇక్కడి ఇంజనీర్లకు సలహానివ్వడం- సమస్యా పరిష్కారానికి తోడ్పడదు.

అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం

పర్నాలుగుబొమ్మలు ఆహారధాన్యాలు మూడు బొమ్మలు కాయ కూరలు కొద్దిగా కాయగూరలు. పాలు, ఐదు పర్యాప్తమైన ఇతర ఆహార పదార్ధాలు.

దీన్ని కోరటం మితిమీరి అడగటంగా ఎవరనగలరు?

ఇక వస్త్రం విషయమేమిటి? సంవత్సరానికి పద్దెనిమిది గజాల వస్త్రం.

అవసరాల ప్రాతిపదిక మీద జీతం అంటే ఇదే ఇదే కాకుండా ఉంటానికి సుఖమైన ఇల్లు కూడా వుండాలి

1957లో జరిగిన భారత కార్మిక మహాసభ చేసిన సిఫారసులను పరిశీలిస్తే అవి ఎంతో న్యాయసమ్మతంగా వున్నట్టు తోచకమానదు. అడిగినవన్నీ ఇవ్వటం జరిగినట్టయితే జీవితం, హుందాగా మాత్రం గడపటానికి వీలుగావుంటుంది.

భారతీయ కార్మికమహాసభ 11 సంవత్సరాల క్రితం జరిగింది: జీతంమీద ఆధారపడేవారి పరిస్థితి అప్పటినుంచి కొంత మెరుగుపడింది. అయితే వాటిలో ఎక్కువమందికి ఇప్పటికీ కనీసఅవసరాలు కూడా లేవు.

అవసరాల ప్రాతిపదికమీద జీతం వుండాలన్న కోరికవలన ఒకసమస్యం ఏర్పడతోంది అవసరాలకూ అందుబాటులో వున్న వాటికీ మధ్య వెడల్పాటి అగాధం వుందన్నదే అసత్యం

"ప్రజల జీవనప్రమాణాలను పెంచి వారికి సంపన్నజీవితం కొంతఅవకాశాలు సమకూర్చేట్టుగా అభివృద్ధికృషిని, ప్రారంభించటమే ప్రస్తుత సికిలో ప్రణాళికరచన ప్రధానలక్ష్యం అయివుంది"

పదిహేను సంవత్సరాల క్రితం ప్రథమ పంచవర్ష ప్రణాళిక విషయంలో చెప్పబడింది ఇది

ఆ లక్ష్యసాధనలో మనం ఎంత వరకు పురోగమించగలిగాము? అన్న ప్రశ్న వుంది. ఎక్కువ లేదనే చెప్పాలి మనం ఇంకా సాధించవలసి వున్నదాన్ని గురించి ఆలోచిస్తే మనం ఇంతవరకు గడించింది ఎక్కువ లేదని ఒప్పుకోక తప్పదు

జనాభా పెరుగుదల ఇందుకు గల కారణాలలో ఒకటి. 1960-61 లో కొత్త కోట్ల టన్నుల ఆహారధాన్యాలు వండాయి. కిందటేడు 1967-68 లో వాటి ఉత్పత్తి కోట్ల టన్నులకు పెరిగింది అయినప్పటికీ తలసరి లభ్యమౌతున్న మొత్తంలో మార్పేమీ లేదు 1961లో [illegible] కోట్ల జనాభా ఇప్పుడు [illegible] కోట్లకు పెరగటమే ఇందుకు కారణం. జనాభా పెరుగుదలను అరికట్టటానికే మనం కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించాము. జనాభా పెరుగుదలమూలంగా అభివృద్ధి వలన సమకూరిన లాభాలు సమ్మకావటం మనం ఆమోదించలేము.

అయితే, మెరుగైన జీవితాన్ని సమకూర్చేందుకు జరుగుతున్న కృషిలో మనం కొన్ని రంగాలలో కొంత అభివృద్ధి సాధించగలిగాము. పారిశ్రామిక కార్మికులు, ప్రభుత్వరంగంలోయేర్పాటు చేయబడిన సంస్థలలో పనిచేసేవారు, భూవసతిలేని కార్మికులు, వ్యవసాయ కౌలుదార్లు, వెనుకబడిన వర్గాలవారు కాలక్రమేణా కొన్నిహక్కులు సాధించుకున్నారు. రెండు దశాబ్దాల క్రిందట వీరిని ఎవరూ లెక్కచేసేవారు కారు. ఈరోజున వారుచెప్పేది అందరుశ్రద్ధతో వింటున్నారు.

కార్మికుల పరిస్థితిని మెరుగుపరచటానికిగాను అనేక చర్యలు తీసుకోవటం జరిగింది కనీస జీతాలచట్టం బోనస్ చట్టం మొదలైనవాటిని యేర్పాటు చేశారు ఉద్యోగుల ప్రభుత్వభీమా పథకాన్ని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టారు

స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన ప్రజాస్వామ్య ప్రభుత్వం 'మూగ ప్రజలకు' సేవచేసే ఉద్దేశంతో. ఇతర చర్యలు చాలావాటిని కూడా తీసుకుంది మహాత్మాగాంధి భారత ప్రజలలో అధిక సంఖ్యాకులను 'మూగప్రజలుగా' అభివర్ణించేవారు. సాంఘిక భద్రత పథకం కూర్చేందుకు ఉద్దేశించిన ఈ చర్యలను ఒకటి తర్వాత ఒకటి ఇంతవేగంగా అమలు జరపటంలో ఈ విషయం ప్రపంచదృష్టిని ఆకర్షించింది

ఈ చట్టాలను అమలు జరపటమే కాకుండా, క్రమక్రమంగా వీటిని ఎక్కువ విషయాలకు అనువర్తించటుగా చేశారు అనేక పరిశ్రమలకు ఇటీవల వేతన నిర్ణాయక సంఘాలను యేర్పాటు చేశారు

పబ్లిక్ రంగంలో యేర్పాటు చేయబడిన సంస్థల సిబ్బందికిగాను వేతన నిర్ణాయక సంఘాలను యేర్పాటుచేసి ధరల పెరుగుదల ఫలితంగా సిబ్బంది ఇబ్బందులకు గురికాకుండా చేయటానికి కృషి జరిగింది అదర్శ యాజమాన్యంగావుండే ప్రభుత్వం, తన సిబ్బందికి వైద్య చికిత్స సౌకర్యాన్ని కలిగించింది వారికి గృహాలు నిర్మించటానికి సబ్సిడీ యిస్తున్నది. కష్టాలకు లోనౌతూ మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు పింఛను సౌకర్యం కలుగజేయటానికి కుటుంబ పింఛను పథకంలో ఇటీవల మార్పులు తెచ్చి సడలించారు ఇదే కాకుండా ప్రావిడెంట్ ఫండ్ పథకం, గ్రాట్యుటీ పింఛను పథకం మొదలైనవి కూడా అమలులో వున్నాయి గృహనిర్మాణానికి వాహనాలను కొనుక్కోటానికి ఋణసౌకర్యం కలుగజేయటానికి సంబంధించిన నిజ ధనలను కూడా సడలించారు.

వ్యవస్థీకృతమైన నగర విభాగంలో జీతాలు ఆర్జించుకుంటున్న వారికి మాత్రమే ఈ చర్యలు వరిస్తాయన టంలో సందేహం లేదు. దేశంలో సౌకర్యాలు అంగినంతగాలేని ప్రజలలో వీరు ఒక భాగం మాత్రమే. గ్రామీణ ప్రాంతాలలోని బీద ప్రజానీకానికి వరికొన్ని సౌకర్యాలు సమకూర్చటమన్నది ప్రభుత్వం డి మెన కార్యమని చెప్పక తప్పదు ఈ రంగంలో ఎంతో కృషి జరిగిందని చెప్పట. సాహసంతో కూడిన పనే అవుతుంది

అయితే, జమీందారీలను రద్దుచేయటం, పంటలో కౌలుదారులకు వాటా ఇచ్చే విషయమై చాల రాష్ట్రాలలో నిబంధనలు యేర్పాటు చేయటం, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించటం మొదలైన చర్యల ఫలితంగా ఈ దేశంలో గ్రామాలలోని సామాన్య ప్రజానీకానికి కొన్ని సౌకర్యాలు సమకూరాయి గ్రామాలకు కూడా ప్రజాస్వామ్యాన్ని విస్తరింపచేయటంతో, అక్కడ కొనసాగుతున్న దౌర్జన్యం చాలావరకు తగ్గింది.

ఇదేకాకుండ, పాఠశాల విద్యను విస్తరింపచేయటం, అనువర్తులు శాశ్వత సంఖ్యను పెంచట రోడ్డు ప్రాతిపదికన రవాణా సౌకర్యాలను క్రమక్రమంగా అధికం చేయటం మొదలైన చర్యల ప్రభావం సామాన్యప్రజల పరిస్థితిపై కనిపించింది

దీన్నంతా ప్రోత్సహించటానికి వీలు లేదు అయితే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని లక్షలాది సామాన్య ప్రజలు నిర్భయంగా ప్రతిఘటనగెట్టి చేయటానికి ఇంకా ఎంతకాలం పాటు పడవలసి వుంటుందాయని ఆశ్చర్యపడవలసి వస్తున్నది

ఈ "[illegible] ప్రజల కొరకు" పని జరుగుతున్నా కాము లెక్కచేయమని చెప్పటానికి ఎవ్వరికీ వీలుకాదు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులకు కాని పారిశ్రామిక కార్మికులకుగాని ఇదివీలు పడదు

కొటానికి నసువులు లేనపుడు చేతిలో అధికంగా డబ్బువున్నంత మాత్రాన ఏమి ఉపయోగముందన్న విషయం వారికి తెలియకపోదు.

అవసరాల ప్రాతిపదిక మీద జీతం అన్నదాని సారాంశమేమంటే కనీస సౌకర్యాలతో జీవిత గౌరవంగా గడపగలగటానికి ఆహార వస్తువులు సరఫరాచేయటానికి స్థలం మొదలైనవి సమకూర్చుకోగల శక్తి రావటానికి గాను ఎక్కువ డబ్బు కావాలని కాదు. డబ్బువలన ఇవన్నీ సమకూడితే తప్పక అడక్కే కావాలని వుంటుంది అది కానపుడు, వారికి వీటిని సమకూర్చగలిగి గిది కావాలి

ఇది డబ్బుకు సంబంధించిన సమస్యే అయినట్లయితే, దీనికి సులభమైన పరిష్కార మార్గముంది నమ్ములు ముద్రించటం మూలంగా సమస్య పరిష్కారం కాకపోతే అప్పు యంత్రాలను అధికకాలం పనిచేయించి నోట్లను ముద్రించవచ్చు.

అటువంటి డబ్బు ఎవరికీ అవసరం లేదు. ఎందుకంటే దానివలన ధరలు పెరుగుతాయి డబ్బువిలువ పోతుంది

అసలు విషయం డబ్బుకాదు ఆ డబ్బుతో పేటిని కొనటానికి వీలౌతుందన్నదే అసలు విషయం. ఆహారం, వస్త్రం గృహవసతి మొదలైన ప్రాథమిక అవసరాలను దీర్ఘంగా తీర్చగలిగితే ఉద్యోగులు తమ జీతాలను తగ్గించుకోటానికి అంగీకరించేట్టు చేయవచ్చును తగినంతగా ఆహారం లేనపుడు డబ్బువుండి లాభమేమిటి? వస్త్రాలు, గృహవసతి, ఇతర అవసరాల విషయంలో కూడా ఇదే సూత్రం అనువర్తిస్తుంది అవసరాల ప్రాతిపదిక మీద జీత ఇవ్వాలనే వాదం సారాంశం ప్రాథమిక అవసరాలను సమకూర్చాలనే

మన ప్రాధాన్యక్రమం స్పష్టమైంగా వుండా అని, మన అవసరాలకు తగినట్లుగా మన సాంఘిక, ఆర్ధిక విధానాలున్నాయా అని ప్రశ్నించవచ్చు ఐతే న్యాయబద్ధమైన సమాజాన్ని దాన్ని సామ్యవాద సమాజమని కానీ మరే పేరుతో పిలిచినా ఉన్నతి ప్రాతిపదిక మీద రూపొందించిన విధానాన్ని అనుసరించట మూలంగానే యేర్పాటుచేయటానికి వీలౌతుంది. డబ్బును పెంచటం మూలంగా మాత్రం దాన్ని సృష్టించలేము.

పౌరుల ప్రాథమిక అవసరాలను ఎక్కువగా సమకూర్చే లక్ష్యానికి అనుగుణమైందిగా జీతాన్ని పెంచాలన్న కోరిక వుండాలంటే దానివలన వసతులు నిస్సారంగగలిగినప్పుడే వీలౌతుంది అలాగాకుండా దీనివలన వస్తువుల ధర పెరిగి తత్ఫలితంగా అవిలభ్యపడటం దుర్లభమైతే అది ఆశించిన లక్ష్యానికి విరోధంగా తయారౌతుంది

ఈ తాలను పెంచడం వలన గా అవసరాలను ఎంతవరకు తీర్చగలుగుతాము? అవసరాలను తీర్చటం ఎంతవరకు వీలౌతుంది? అన్నదే ప్రశ్న"

ఈ ప్రశ్నకు సమాధానం సామాన్యమైంది కొన్ని వస్తువుల విషయంలో ఉదాహరణకు ఆహార పదార్ధాలు వంటి చైనవాటి విషయంలో, జీతం పెంచటం మూలంగా కొనుగోలుశక్తి పెరుగుతుంది గృహవసతి, పాలు, కోడిగుడ్లు కాయగూరలు, వంటి మొదలైనవాటి విషయంలో పెరిగే కొనుగోలుశక్తి వలన [illegible] దీనివలన కొనుగోలుశక్తి [illegible]

ప్రజలకు వసతులను, సౌకర్యాలను సమకూర్చటానికి అంటు సదుపాయాలు అవి దీనివలన వికసిస్తుంది ప్రతిపాదిస్తున్న జనాభా పెరుగుతున్నందునదీనినిపెగ సమకూర్చాలి

మనకు అనుభవం అంతగా లేకపోయినా మనం ఎన్నికలొస్తున్నా సమయంలో సమకూర్చటంలో మన ప్రదర్శన అంత చురుగ్గా లేదు.

అవసరాల ప్రాతిపదికమీద జరాయాలో ఆమోదించి పెద్దలు అంగాలను పరిశీలిస్తాము ఆహార ధాన్యాల విషయంలో, స్వయం సమృద్ధి సంపాదించటం ఆ లక్ష్యం తప్పకపోయినా ఈ లక్ష్యమును నిర్ణయించుకొన్నామని ఏవిధంగా చెప్పగలము? లక్షమైనా తప్పకుండా నెరవేరగలదు. ఇందుకు సంతోషంగా ఉండవలసిన సందేహం లేదు. వస్త్రం విషయంలో కూడా ఇదేవర్తిస్తుంది.

పాలు కాయగూరలు, పండ్లు కోడిగుడ్లు వంటి పుష్టినిచ్చే ఆహార పదార్ధాలు అంతఎక్కువగా లభ్యపడటం లేదు గృహాలు. అనువర్తులు, మొదలైనవి కూడా అంత అధికంగా లేవు. అందువలన పోషణవిషయాలలోనూ ఉక్కు, సిమెంటు మొదలైనవాటిలోనూ వైద్య విద్యలోను ఎక్కువ పెట్టుబడి పెట్టవలసి వుంటుంది.

కాబట్టి, సాంఘిక అవసరాలను తీర్చటానికి తగినంతసరుకులను సమకూర్చగల వీటిలో పెట్టుబడి పెట్టడమే సరియైనపద్ధతి అనుపిచుకోగలదు

వ్యవసాయిక విషయంలో, ఇదే రకము దానిఫలితాలను మనంచూస్తూనే వున్నాము స్వయంసమృద్ధిఅంటే వరుసగా కిందట ప్రజలునవ్వేవారు. దాని సాధించగలమని ఈరోజున భావిస్తున్నాము. నీటిపారుదల వ్యవసాయ పరిశోధన. ఋణవసతి, మార్కెటింగ్ రసాయనిక ఎరువులు మొదలైనవాటిలో పెట్టిన పెట్టుబడుల మూలంగా గొప్ప ఫలితాలు వసూలుతున్నాయి

ఈ పెట్టుబడులను ఎలా పెట్టగలిగాము? లక్షలాది ప్రజలు చెమటోడ్చి పనిచేయటంమూలంగాను త్యాగంచేసిన దాని ఫలితంగాను ఇది చేయగలిగాము ఇదిపెట్టుబడే. ఇదిడబ్బుకాదుఈపెట్టుబడి లేకపోయినట్టయితే దారిద్ర్యం ఇంకా పెరుగుతూనే ఉండేది

ఆహారధాన్యాల విషయంలో జరిగినది పరిశ్రమలరంగంలోనూ సాధించగలదు. కొత్తగా పెట్టిన పెట్టుబడుల ఫలితాలు, ప్రజలు అనుకున్న దానికంటేత్వరలోనే సమకూడగలవు

ఈ ఫలితాలు సమకూడినపుడు ఇవి చెమటోడ్చి పనిచేసిన త్యాగంచేసిన, ఆ ప్రజలకు అందెట్టుచేయాలి. వారికి డబ్బు లేదన్నంత మాత్రాన వాటిని వారికి దూరం చేయరాదు జీతాలను అప్పుడు పెంచాలి అప్పుడే జీతాలు పెంచడమన్నదానికి సరియైనఅర్ధం ఏర్పడుతుంది ఎందుకంటే అప్పుడు డబ్బుతో కొనుక్కోటానికి వస్తువులు ఉంటాయి

వసతులు, సరుకుల విషయంలో సమృద్ధతను సాధించటానికి అవసరమైన పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పుడు మనం కృషి చేయాలి

అవసరాల ప్రాతిపదిక మీద జీతం వుండాలన్న కోరికకు సంబంధించిన వేర్వేరు విషయాలు స్పష్టంగా తెలుస్తూనే వున్నాయి

1 అది న్యాయమైనదే. దానిని ఎవరూ వాదించలేరు అవసరాలను సమకూర్చుకోటానికి, అని పాలు కోడిగుడ్లు, గృహవసతి, మొదలైనవి పెరిగా కావాలి- జీతం కావాలని కోరటం అది వాటిసమ్లయిలు సరిగా లేనపుడు - నిజంగా అవి సరిగా లేనపుడు జీతం పెంచినంతమాత్రాన వాటిని కొనలేరు.

2 జీతం పెంచినపుడు అందువలన లాభం పొందిన వ్యక్తి కొన్నివస్తువులను అదనంగా కొనగలుగుతాడు. ప్రజలలో అధికసంఖ్యాకులకు లేక పోయినప్పటికీ పనిచేసే వారిలో కొంతమంది మాత్రమే ఎంత ఖరీదైనా వాటిని సమకూర్చా అని. సామర్ధ్యంగల వ్యక్తి సూచించదు

3. ప్రభుత్వానికి తన సిబ్బంది విషయంలో వున్నవాటికి మించిన బాధ్యతలు ఉన్నాయని ప్రభుత్వోద్యోగి ప్రతి ఒక్కరు ఒప్పుకోక తప్పదు

4 కార్మికుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతున్నందున వారికిఉపాధికల్పించటానికిగాను ఉద్యోగావకాశాలను పెంచటంకూడా ప్రభుత్వ బాధ్యతని చెప్పవలసివుంది ఇదివరకే ఉద్యోగంలో వున్నవారి జీతాలను పెంచటం ఎంత ముఖ్యమో ఉద్యోగావకాశాలను పెంచటం కూడా అంతే ముఖ్యం.

5. ఎక్కువగా సప్లయిలు సమకూర్చాలని కోరాలిగాని, వాటి ఖరీదు ఎక్కువగా వుండాలని కోరరాదు.

6. ప్రజల అవసరాలను వీలైనంత త్వరలో తీర్చగలందులకు ఉత్పత్తి విషయాలలో పెట్టుబడులు కొనసాగించే విధానాన్ని అనుసరిస్తూనే వుండాలి.

7 పొదుపు చేయాలని చెప్పే సూత్రం ఒక్కరికే వర్తింపచేయాలా అని ప్రశ్నించే హక్కు ఉద్యోగులకు వుంది

కోరికలు నమంజసమైనవే వీలైనంత త్వరలో వాటినితీర్చటానికి మనం అన్ని విధాలా ప్రయత్నిస్తాము.

విదేశీ సహాయం తగ్గించేదిలేదని బ్రిటన్ ప్రకటన

లండన్, సెప్టెంబర్ 16 (రాయిటర్)

ప్రపంచ ఆఫ్రికాదేశాలలో ఉన్నవాటికి విదేశీ సహాయాన్ని తగ్గించేదిలేదని [illegible] అభివృద్ధి వ్యవహారాల శాఖమంత్రి తెలిపారు

ఉచిత హిందీతరగతులు

హైదరాబాదు, సెప్టెంబర్ 16

దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) హైదరాబాదుద్వారా వెంకటరావు మెమోరియల్ హైస్కూలు శాలిబండ. లాల్‌దర్వాజ, హైదరాబాదునందు హిందీ విశారద విద్యాలయంలో ఉచితతరగతులు నడుపబడుచున్నవి పథ ప్రాథమిక, మధ్యమ రాష్ట్రభాష ప్రవేశిక విశారద వరకుగల పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. విద్యార్ధులు విద్యాలయంలో ప్రవిష్టులై మిగిలిన ఇతర వివరములు తెలుసుకొనవచ్చును

విద్యాలయ సమయము: సాయంత్రం గం. 6 నుండి 8 గంటలవరకు.

జనవాక్యం

సికింద్రాబాద్ సూపర్ బజార్ ధరలు

ఆర్యా,

సికింద్రాబాద్ సూపర్ బజార్ లోని ధరలు, మామూలుగా చిల్లర కొట్టుల ధరలమీదిగా వేరుగా వున్నాయి కొన్ని వస్తువుల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. ముఖ్యంగా పప్పుదినుసుల ధర లేమీ చౌకగా లేవు. సూపర్ బజార్ స్థాపించినది. చౌక ధరలలో వస్తువులనమ్మి, ప్రజలకు సహాయము చేయుటకే గదా!

కొందరు బస్సులపై అక్కడికివస్తారు కాని వారికి వస్తువుల ధరలలో వచ్చిన లాభము కనీసము బస్సు ఛార్జికైనా గిట్టడము లేదు. కావున సూపర్ బజార్ అధికారులు గ్రహించి ధరలను సక్రమ పద్ధతిలో ఉంచుతారని నమ్ముచున్నాను.

ఎమ్. రమేష్

సికిందరాబాద్

* * *

జూలపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి

ఆర్యా,

జూలపల్లి గ్రామపంచాయతీ గ్రామములందు విద్యుచ్ఛక్తి గురించి మేము 1-2-1966న "డివిజనల్ ఇంజనీర్, రూరల్ హైదరాబాద్" వారికి దరఖాస్తులు యిచ్చితిమి. పిదప వారు 29-12-66న సర్వేచేయటకువసామని కబురుచేసిరి కాని వారు రానేలేదు మేము ఎన్నిసార్లు కబురుచేసినా ఎలాంటి చర్య తీసుకొనబడలేదు. ముఖ్యముగా మా గ్రామపంచాయతీలో 42 పెద్దపు నీటి బావులు వున్నవి. పరిసర ప్రాంతములలో పెద్దచెరువులు లేనందున ఇచటి ప్రజలు ఆ బావులపై నవే ఆధారపడి సేద్యము చేసుకొనెదరు కావున ప్రభుత్వం వారు వెంటనే తగుచర్య గైకొని మా గ్రామములకు విద్యుత్ సరఫరా చేయుటకు సర్వే ప్రారంభించవలసినదిగా కోరుతున్నాము. అట్టి సరఫరా జరిగినచో అవి 85 ఎకరములు, కాని 68 ఎకరముల వరికాస్తు కాగలదని మనవి చేయుచున్నాము.

గ్రామప్రజలు

జూలపల్లి

* * *

హైదరాబాదు-విజయవాడ రోడ్డు

ఆర్యా,

మనరాష్ట్రములోని జాతీయ రహదారులలో హైదరాబాదు విజయవాడ రోడ్డు చాలా ప్రాముఖ్యము గలదు ఇది హైదరాబాదు నుండి కోస్తా జిల్లాలను అన్నింటిని కలిపే జాతీయ రహదారి. హైదరాబాదుకు ఎగుమతిఎయ్యే సరుకు అంతా ఈజాతీయరహదారిపై నవే రవాణాయగును. ప్రతిదినము ఈ రోడ్డుపైన కొన్ని వేలమోటారు శకటములు తిరుగుచు వుండును అనుల రాకపోకలు గూడ ఎక్కువగా నుండును

హైదారాబాదునుండి ఈ రహదారిపైన ఇరువది మైళ్లవరకు ఎన్నియో ప్రాథమికోటలు, కర్మాగారములు, సినిమాలని ఆకాశవాణి కేంద్రము గలవు

ఇప్పుడు వున్న రోడ్డు, బ్రిడ్జీలు ఇరుకుగా ఉండి రాకపోకలకుఅనుకూలముగా లేవు. ఎన్నియో ప్రమాదములు ఈ మార్గములో జరిగినవి

మరియు నగరానికి కావలసినంత పశుగ్రాసము ఈ మార్గము గుండా ఎగుమతి జరుగును

ప్రభుత్వము సాధ్యమైనంత త్వరలో ఈరోడ్డు వెడల్పుచేసి ప్రజల రాకపోకల వడుపాయము కలుగచేయవలయునని రాష్ట్రపతి ఉద్యోగిని కోరుచున్నాను

కాశెపల్లి సుదర్శన్ రెడ్డి

కోదాడ

* * *

గొల్లపల్లి గ్రామరోడ్ల దుస్థితి

ఆర్యా,

సిరిసిల్లాతాలూకా గొల్లపల్లి గ్రామములోని రోడ్లదుస్థితి గురించి "జనవాక్యం" శీర్షికక్రింద 31-7-68తారీఖున గ్రామస్థుడు మరియు "నిజం" 1-8-68తారీఖు ప్రచురించిన లేఖలను పురస్కరించుకొని, పంచాయితీ సమితి వేములవాడ అధికారులు గొల్లపల్లిని దర్శించి విషయములు తెలుసుకొనిరి గొల్లపల్లి గ్రామములోని వీధుల మరమ్మతుకై రూ. 6800/- అంచనాకు మంజూరి ఇవ్వడైనది

మంజూరి వివరములు,-

1. కె. రాజయ్య ఇంటినుండి ఎమ్. పాపయ్య దొడ్డివరకు పేవ్ మెంట్ కొరకు రూ. 2100/-

2. మొదటి భాగముపై మొరము పంచుటకొరకు రూ. 1800/-

3 వి. లింగయ్య ఇంటివద్ద పేవ్ మెంటుకొరకు రూ 1500/-

4 జనార్ధనరెడ్డి దొడ్డివద్ద పేవ్ మెంటు కొరకు రూ 1[illegible]0/- మరిమ్మతు పని చురుకుగా సాగుతూనే ఉన్నది.

"జనసంబంధశాఖ"

వేములవాడ,

* * *

నగర బస్‌స్టాపుల వద్ద దొంగతనాలు

ఆర్యా,

నగరంలో రోజురోజుకు బస్‌స్టాండుల వద్ద దొంగతనాలు మితిమీరుతున్నాయి. తరుచుగా పర్సులు, సంచులు, వేలవరకు కూడా ఈ పిక్ పాకెట్టువలన పోగొట్టుకుంటున్నారు.

ప్రతి బస్‌స్టాండ్ వద్ద ప్రయాణీకుల రద్దీ సహజమే అయితే ప్రయాణీకులను వరుసగా నిలబెట్టుట పిక్‌పాకెట్లు జరగకుండా చూచుట పోలీసువారి విధి. కావున ప్రతిబస్‌స్టాప్ వద్ద పోలీసులను నియమించాలని, లేదా ప్రతిరూట్ బస్సులకు క్యూ పెట్టాలని కోరుతున్నారు. ఇలా అయితే కొంతవరకైనా దొంగతనాలు అదుపులోకి రాగలవని నా భావన.

ఎ. విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాదు 12

* * *

హకీంపేటలో చౌక దుకాణం ఆవశ్యకత

ఆర్యా,

మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ తాలూకాకు చెందినహకీంపేట-గ్రామం జనాభాలో ఎనభై శాతం ప్రజలు గ్రామములో తినడానికి గింజలు దొరకక ఆకలి బాధకు అలమటిస్తున్నారు. ఇటీవల ఈగ్రామంలో షావుకారులు కొందరు సంపన్నుల వరకు వెళ్ళి "దయదలచి ఇలాకొంత ధాన్యము సహాయము చేసి ఈ పరిస్థితి నుండి కాపాడండి" వినివి నప్పుడు మీ ఋణం తీర్చుకుంటాము" అని అడిగారు. దానికి మధ్య తరగతి రైతులు ఇద్దరు ఒక్కొక్క క్వింటాలు చొప్పున ధాన్యం ఉచితంగానే ఇచ్చినారు మిగతా శ్రీమంతులెవరూ ఏమి ఇవ్వలేదు. ఆగ్రామములోని ఇద్దరు పెద్ద సాహుకార్లు ఒక్కొక్కరు మూడువాలు గుంటల ధాన్యము మార్కెటుకు పంపుతూ ఉండడం చూచి హరిజనులు ఇతర బీద ప్రజలు కొంతమంది 'మాకేదైతే ఎంత ఖరీదుకిచ్చినా మీ దగ్గర లేని ధాన్యము ఇపుడు బ్లాక్ మార్కెట్టుకు వెళ్ళనికి వీలవచ్చింది ఇపుడు ఈ దరుకు గ్రామము నుండి వెను పోనీయము అని చెప్పి అటకాయించగా షావుకారు ఉభయులు "ఈబండ్లు మట్టుకు పోనియండి తరువాత ఇంటికివస్తే మీకు తప్పకుండా సహాయం చేసాము టూ" దాటకేసి బండ్ల తరలించారు. తరువాత ఇంటికి వచ్చిన మీదట "ఎక్కడివిరా గింజలూ మేమే కాలా కష్టాలు పడుతున్నాము చూడాముకే మాలో మేము మాట్లాడుకొని నిర్ణయించి" చెబుతాము అని తుపాకుల్ అందరిని బుజ్జగించి పంపి దాంట తరువాత మొత్తం గ్రామములో ఎక్కడ కూడా డబ్బు లిస్తే గూడా గింజలు దొరకని మధ్య రకపు భయంకరమైన పరిస్థితులు ఏర్పడినవి వర్తకులు మార్కెట్టులో గింజలు లేకుండా చేశారు కెలక్కడ లేక గాని దొక్కాడని బీద ప్రజానీకము పని మానుకొని నాలుగైదు మైళ్ళు దూరం వెళ్ళి ఇతర గ్రామాల నుండి తెచ్చి గింజలు తెచ్చుకోవలసి వస్తున్నది

ఈ గ్రామము గత మూడు సంవత్సరముల నుండి ఏదో ఒక విధమైన అనావృష్టి అతివృష్టిగా అంతమందో అనావృష్టికి గురవుతూ ఉన్నది ప్రజలు సంవత్సరము పొడుగునా అప్పులు చేస్తూనే ఉన్నారు ఈ దాలనప్పులుగా మిగిలే నష్టం [illegible] చాలినటు ఈ సంవత్సరము వర్షాలు కురిసినందుకు ఈ [illegible] తాలు పోయిన గింజలు పాగుబడికి మిగిలే "సాగుబడి" తెర్పు విరివిగానున్నదుకు పంట ఆమొలకలు నర్ధము లేక పాటి, ఎడి పడి కాలువ్వా పోయినది, పరిసార్ల కాట్లు ఎండి పోయినవి. ఇప్పుడు మబ్బు ప్రవాలు సక్రమంగా కురిసినా ఈ పెరులకు ఏ విధమైనా లాభము ఉండబోదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కనుక ప్రభుత్వ కారకారులు ఈ గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి తక్షణ చౌక దుకాణాలను తెరవాల్సిన కోరుతున్నాము ఏకు గ్రామపంచాయతీ కూడా ఈగ్రామ లో విద్యుత్ సర్కారు చేయాలని ప్రార్థిస్తున్నాము.

మాయని గాయపురెడ్డి

హకీంపేట

ప్రభుత్వానికి నిజమైన ప్రతినిధులుగా ఉద్యోగ నిర్వహణ

కేంద్ర ఎక్సైజు, కస్టమ్స్ సిబ్బందికి మంత్రి కె. సి. పంత్ విజ్ఞప్తి

నాగపూర్, సెప్టెంబర్ 16 కేంద్ర ఎక్సైజు, కస్టమ్సు శాఖల ఉద్యోగులు... ప్రభుత్వానికి నిజమైన ప్రతినిధులుగా వ్యవహరించాలని కేంద్ర ఆర్థిక శాఖలో స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

అఖిలభారత కేంద్ర ఎక్సైజు, కస్టమ్సు గుమాస్తాల సమాఖ్య మూడవ మహాసభకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ పంత్ పేటీమధ్యాహ్నం మద్రాసు నుండి ఇక్కడికి వచ్చిన వెంటనే సభ ప్రారంభోత్సవానికి వచ్చి, తిరువాత రైలులో ఢిల్లీ వెళ్ళిపోయారు.

ప్రారంభోత్సవసభకు కేంద్ర ఎక్సైజు కస్టమ్సు బోర్డు అధ్యక్షుడు శ్రీ డి. పి. ఆనంద్ అధ్యక్షత వహించారు.

కేంద్ర ఎక్సైజు, కస్టమ్సు శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అన్నిటికంటే ఎక్కువ ఆదాయం వస్తుందని, అయితే కేవలం పన్నుల వసూలు చేయడమే పరమ లక్ష్యం కాదని శ్రీ పంత్ అన్నారు. ప్రతి ఉద్యోగి దేశ దారిద్ర్య నిర్మూలనా సంగ్రామంలో తన శక్తి కొలదీ పోరాడుతున్నానని సర్వదా భావించాలని ఆయన అన్నారు.

ఒకప్పుడు ప్రభుత్వంలో క్రమశిక్షణ తప్ప మరేమీ అవసరం లేదని అనుకునేవారు. ఇప్పుడు విస్తృతమైన కర్తవ్యాలు, అవినీతి కాలహరణము తదితర ప్రభుత్వానికి ఘోరమైన అపకీర్తి తెస్తున్నాయని శ్రీ పంత్ అన్నారు.

ప్రజలు వివిధస్థాయిలలోనూ ప్రభుత్వోద్యోగులను బట్టి ప్రభుత్వం మంచి చెడ్డలను నిర్ణయించుకుంటారని, అందువల్ల ఉద్యోగులు తమ విధులను నీతివంతంగాను, సమర్థవంతంగాను నిర్వహించాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా సమాఖ్య సమర్పించిన విజ్ఞాపనపత్రంలోని కోర్కెలను గురించి ప్రస్తావిస్తూ, ప్రజలలో అత్యధిక సంఖ్యాకులతో పోలి చూస్తే ఈ ఉద్యోగుల పరిస్థితి చాలా మెరుగుగా ఉందని మంత్రి అన్నారు. అయినప్పటికీ, వారి కోరికలను సానుభూతిపూర్వకంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమాఖ్య సాధించినట్లు చెబుతున్న అనేక కార్యాలు ప్రభుత్వం కలుగజేసూవచ్చిన సౌకర్యాల పరిణామమేననికూడా మంత్రి అన్నారు.

స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల నివారణకుగాను సంయుక్త సలహా పద్ధతుల యంత్రాంగంతోపాటు, స్థానిక స్థాయి యంత్రాంగాలను కూడా నెలకొల్పాలని ప్రభుత్వం తలపోస్తున్నదని శ్రీ పంత్ చెప్పారు.

సెప్టెంబర్ 12న తేదీన ప్రారంభమైన ఈ నాలుగురోజులసభ నేడు ముగి...

మంత్రుల పర్యటన

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సెప్టెంబర్ 17వ తేదీన రైలులో హైదరాబాదు నుంచి ఒంగోలు వెళతారు. మర్నాడు పొదిలి దర్శి, నిగిరిలను" 19వ తేదీన ఉదయగిరి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులను సందర్శిస్తారు. 20వ తేదీన నెల్లూరులో సోమశిల మహాసభలో పాల్గొంటారు. స్వర్గీయ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు. మహిళా శాఖ ప్రారంభోత్సవం చేసారు 21వ తేదీన కాళహస్తి రేణిగుంటలను సందర్శించిన పిమ్మట మద్రాసు వెళతారు. 22వ తేదీ ఉదయం రాజధానికి తిరిగివస్తారు.

* * *

జనసంబంధ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సెప్టెంబర్ 16వ తేదీన 9.00 గంటలకు భువనగిరి వెళ్లారు. అచ్చటినుండి రామన్నపేట వెళ్ళి అదే రోజు సాయంత్రం రాజధానికి తిరిగి వస్తారు.

* * *

కమ్యూనిటీ... శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాదు నుంచి సిద్దిపేట వెళతారు. తర్వాత కెప్టెన్ రఘునాధరావు స్మారక కార్యక్రమంలో పాల్గొంటారు. కోహెడ గ్రామంలో విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవం చేసారు. ఆ దేరోజు రాత్రి మంత్రి నగరానికి చేరుకుంటారు.

ఇబ్రాహీమ్ అలీ అన్సారి రేడియో ప్రసంగం

హైదరాబాదు సెప్టెంబర్ 16 కుటుంబ నియంత్రణశాఖ... రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీమ్ అలీ అన్సారి ఇచ్చేన రేడియో ప్రసంగం ఈనెల 17న రాత్రి 7 గం॥ 10 నిమిషాలకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమంలో... విజయవాడ కేంద్రాల నుంచి కూడా వినవచ్చును.

గోవాను పోర్చుగీస్ పౌరసత్వం పొందుతున్నట్లు వెల్లడి

బొంబాయి, సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ)

భారత పౌరసత్వంగల గోవా ప్రజలు ఆఫ్రికాలోని పోర్చుగీస్ వలసలకు వెళ్ళేందుకు పోర్చుగీస్ పౌరసత్వం స్వీకరిస్తున్నట్లు భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులపై గోవాలలో చదువుకొంటున్న ఆ గోవా విద్యార్థులు ఒక వినతిపత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

ఢిల్లీలోని దేశీయ... కార్యాలయం ద్వారా గోవనులు పోర్చుగల్ పౌరసత్వం సంపాదించారని, ఆఫ్రికా వలసలలోని సాంఘిక, రాజకీయ మూలంగా ఎవరైనా పోర్చుగీసు సంతతికి చెందినవారు... భాగము అని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

పోర్చుగీసు సెన్సస్ లో చేరేదుకు 12 మంది గోవా విద్యార్థులు ఆ పోర్చుగల్ మీదుగా గోవాకు బయలుదేరనట్టు వారు పేర్కొన్నారు. వీరికి వారిని అబ్బదించారు ప్రోత్సహిస్తున్నారని కూడా వినతిపత్రం పేర్కొంటున్నది.

పోర్చుగీసు గూఢచారులు భారతదేశంలో ఉన్నారని ఆ వినతిపత్రం పేర్కొంటున్నది.

ఆక్షేపణలకు తావులేని విధంగా ఎన్నికల నిర్వహణ

యు పి అధికారులకు గవర్నర్ ఆదేశం

లక్నో సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ) పక్షపాతం చూపినట్లు ఫిర్యాదులు రావడానికి అవకాశం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల నిర్వహణ సిబ్బంది అధికారులను ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ బి. గోపాలరెడ్డి కోరారు.

ఉత్తర ప్రదేశ్ సివిల్ ఉద్యోగుల సంఘం ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా అన్నారు.

ప్రభుత్వ అధికారులలోనికి రామన్నదో ఊహించి, దాని ప్రభావం సంపాదించే కోసం పరిపాలనా యంత్రాంగాన్ని తయారు చేయరాదని, కర్తవ్యనిర్వహణలో పూర్తిగా నిష్పక్షపాతంగా వుండవలసి ఉంటుందని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

న్యాయమైన కోరికలపట్ల తనకు సానుభూతి ఉన్నదని, అయితే వాటిని విడివిడిగా ఆలోచించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

సమైక్యమైన కోరికల గురించి ఎన్నికలయిన ప్రభుత్వం సర్పడిన ప్రభుత్వమే నిర్ణయించగలదని, సర్దుబాటు చేసుకొనడానికి గల అవకాశంగల కోరికలను అంగీకరించడానికి ఎంతవరకు అవకాశాలున్నాయో తాను పరిశీలించగలనని ఆయన అన్నారు.

బీహార్ లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక

వడపోత సంఘం ఏర్పాటుకు తిరుగుబాటు వాదుల విజ్ఞప్తి

పాట్నా సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ) బీహార్ లో జరగనున్న మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయడానికి పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడానికి పార్లమెంటులో ఏర్పాటు చేసినట్టుగా బీహార్ ఎన్నికల సంఘం స్థాపించిన వడపోత సంఘాన్ని ఏర్పాటు చేయాలని తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు కోరుతున్నారు.

పి సి సి మాజీ అధ్యక్షుడు శ్రీ యుతులు రామ్ లఖన్ సింగ్ యాదవ్ మొదలైన ఖయ్యూమ్ అన్సారి ఈ కోరికను అధిష్ఠానవర్గానికి తెలియజేయడానికి ఢిల్లీ వెళుతున్నారని ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేసిన శ్రీ ప్రభునాథ్ తివారీ చెప్పారు.

తెలంగాణా రక్షణల పొడిగింపునకు ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్ సెప్టెంబర్ 16

తెలంగాణా ప్రత్యేక రక్షణల గడువు మరో పదేళ్ళపాటు పొడిగించాలని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల మధ్య భావ సమైక్యం ఏర్పడటం అవసరమన్న అభిప్రాయంతో కార్యవర్గం ఏకీభవిస్తున్నదని విద్య ఉద్యోగాలు, ఆర్థిక రంగాలలో తెలంగాణా ప్రాంతం ఇంకా వెనుకబడి ఉండటంవల్ల రక్షణల అవసరం ఇంకా ఎక్కువైపోయే అవకాశం ఉన్నదని తీర్మానంలో పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతంలో ముల్కీలు కానటువంటి అర్హతలు ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఆయా ఉద్యోగాలకు స్థానికులు లభించేవరకే ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయాలని కార్యవర్గం మరొక తీర్మానంలో సూచించినది. ఇలా చేయడం పిల్లల తెలంగాణా పాఠశాలల్లో పిల్లలు చదువుకు ఇబ్బందికలగకపోవటమే గాక స్థానికుల నిరుద్యోగ సమస్యను కూడా తీర్చినట్లు కాగలదని వివరించారు.

కేంద్ర ప్రభుత్వఉద్యోగుల ఉద్యమంపట్ల కార్యవర్గం సానుభూతిని ప్రకటించి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది మనస్థితిని ఖండించినది.

బొంబాయిలో వీధికి ఎన్. వి. గాడ్గిల్ పేరు

బొంబాయి సెప్టెంబర్ 16 (యుఎన్ఐ)

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయం ఉన్న వీధిగల్లీకి మహారాష్ట్ర ప్రాంత స్వాతంత్ర్య యోధుడు ఎన్. వి. గాడ్గిల్ స్మృతి చిహ్నంగా కాకా సాహెబ్ గాడ్గిల్ మార్గ్ అని హోమ్ మంత్రి శ్రీ చవాన్ నిన్న నామకరణం చేసారు.

దక్షిణ గిరిజన కాంగ్రెస్ కమిటీ యొక్క సభ జరిగినది. ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు హాజరైనారు.

ప్రజాతంత్ర సోషలిస్టు? ...సంఘం ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16

చిక్కడపల్లిలో సూర్యనగర్ ప్రజాతంత్ర యువజన సంఘం సర్వసభ్యసమావేశం ఎన్నికలు నిన్న శ్రీ పి. వెంకట స్వామి అధ్యక్షతన జరిగినవి. దిగువ పేర్కొన్నవారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

యం. పొన్నస్వామి అధ్యక్షుడు సి. హెచ్. వీర ఉపాధ్యక్షుడు, కె. నరేందర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షరీఫ్ సహాయ కార్యదర్శి య వెంకటేశ్ సాంస్కృతిక విభాగ కార్యదర్శి, మీర్జాయూసుఫ్ బేగ్ క్రీడా విభాగం కార్యదర్శి. మహమ్మద్ ... కోశాధికారి జి. రాములు ... కార్యదర్శి శ్రీయుతులు ... నరసింగరావు యస్ శ్రీనివాసరావు, చందనసింగ్, యం. రాములు పి. గోపాల్ కార్యవర్గ సభ్యులు సభ్యులు.

సూర్యనగర్ పౌర ప్రముఖులు శ్రీయుతులు వి. వెంకటస్వామి. టి. సుందరసింగ్, యం. హనుమయ్య, పి. చంద్రయ్య, వి. నారాయణరాజు ఆర్. అప్పయ్య కె వెంకయ్యగార్లు సభ్యులుగా ఒక సలహా సంఘాన్ని ఎన్నుకున్నారు.

నిజామాబాద్ మునిసిపల్ ఉపఎన్నిక ఎన్. ఎస్. రెడ్డి గెలుపు

నిజామాబాద్ సెప్టెంబర్ 16 (యు యన్ ఐ)

నిజామాబాద్ మునిసిపాలిటి ఐదవ వార్డు కు జరిగిన ఉపఎన్నికలో శ్రీ యన్ యస్ రెడ్డి ఎన్నికైనారు, ఆయన శ్రీ యస్ ఆర్ పల్లయ్యను ఓడించారు.

ఓటింగు విరమణకే ఐక్య రాజ్య ఆఫ్రికా అధినాయకుల విజ్ఞప్తి

అల్జియర్స్, సెప్టెంబర్ 16

పోరాటం విరమించి ఫిరాయింపు శాంతి చర్చల మార్గం అనుసరించడానికి పోర్చుగీస్ సంసిద్ధత తెలపాలని ఆఫ్రికా ఐక్యతా సంస్థ అధినాయక సమావేశం ఏర్పాటు చేసిన... ప్రణాళిక విజ్ఞప్తి చేసినది.

నుదీర్ఘంగా జరిగిన రహస్య చర్చల అనంతరం ఆమోదించిన తీర్మానం పోరాటం విలువైనదిగా బయాఫ్రా పేర్కొంటూ ఆ సమస్యలపై పోరాటంలో పాల్గొన్న వారందరిని ఫెడరల్ ప్రభుత్వ ఉమ్మడి రాజ్యంగా ఉంచాలని ... విజ్ఞప్తి చేసినది.

బయాఫ్రా స్వాతంత్ర్యం గురించి ఈ సమావేశం నిరాకరించినది బయాఫ్రాను గుర్తించిన టాంజానియా, జాంబియా, గబన్, ఐవరీకోస్ట్ అనే నాలుగు రాష్ట్రాలను ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులలో అధిక సంఖ్యాకుల బయాఫ్రా పట్ల సానుభూతి లేదు.

నైజీరియాలో అంతర్యుద్ధ విరమణకు, ఉభయపక్షాల మధ్య చర్చలకు విజ్ఞప్తి చేసినూతీర్మానాని దాలంబియాఫ్రా సానుకూలరాజ్యాలు ...

అధిక సంఖ్యాకులు ఆమోదించిన తీర్మానం బయాఫ్రా వేర్పాటుతో గా కాంగోను... ప్రయత్నం తోపోల్చారు. ఈరెండు సందర్భాలలోను వేర్పాటు ఉద్యమాన్ని ఆఫ్రికా ఐక్యతా సంస్థలోని నాయకులు ఖండించారు.

ఇజ్రాయిల్ దురాక్రమణ ఖండనపై అభిప్రాయభేదాలు

ఆక్రమిత అరబ్ భూభాగాల నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని సమావేశం కోరినది కాని ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించే విషయంలో ఏకీభావం కుదరలేదు.

వికారాబాద్ కరువు బాధితులకు తక్షణ సహాయానికై విజ్ఞప్తి

రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజుకు మెమొరాండం సమర్పణ

వికారాబాద్, సెప్టెంబర్ 16

వికారాబాద్ తాలూకాలో చౌకదుకాణాలను నెలకొల్పాలని, గ్రామీణ ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజుకు సమర్పించిన ఒక మెమొరాండంలో లేబర్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఆర్గనైజర్ శ్రీ సిద్దప్ప హోనెళ్లి తదితరులు విజ్ఞప్తి చేసారు.

తాక్కావి వసూళ్లను, శిస్తుబకాయిలను నిలిపివేయడమేగాక, అత్యవసర సహాయంగాతక్కావీరుణాలనుమంజూరు చేయాలనికూడా వారు కోరారు.

బావుల త్రవ్వకానికి సబ్సిడీ ఇవ్వాలని విజ్ఞాపనపత్రంలో సూచించారు.

22వ తేదీన సూర్యగ్రహణం

మ్యూనిక్ సెప్టెంబర్ 16 యుఎన్ఐ 22వ తేదీ ఆదివారం సంపూర్ణ సూర్యగ్రహణం భారతదేశంలో ఇది పూర్తిగా కనిపించదు.

కాశ్మీర్ లోని కొన్ని ప్రాంతాలలో యీ గ్రహణం 2 గంటలసేపు కనిపించిందీ తూర్పు దక్షిణాది ప్రాంతాలకు వచ్చిన కొలది కాలం తగ్గుతుంది ఇంఫాల్ లో 16 నిముషాలు మద్రాసులో 49 నిముషాలు కనుపిస్తుంది.

బొంబాయి, ఢిల్లీలలో గంటా 31 నిముషాలపాటు కనుపిస్తుంది.

సూర్యగ్రహణం శ్రీనగర్ ప్రాంతాలలో సాయంత్రం 4-31 ట్రివేండ్రమ్ ప్రాంతంలో 5.26కి ప్రారంభమౌతుంది.

అశ్వారావుపేటలో గిరిజన పాఠశాల

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబర్ 16

అశ్వారావుపేట పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం యిటీవల సమితి అధ్యక్షులు శ్రీ కంచిమర్ల వెంకట రామారావు అధ్యక్షతన సమావేశమయినది. శ్రీ పులిపాటి రామారావు నూతన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు.

అంకంపాలెం; అనంతవరం గ్రామాలలో రెండు గిరిజన పాఠశాలలను యీ సంవత్సరం గిరిజనాభివృద్ధి పథక క్రింద ప్రారంభించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

గజవెల్లిలో భగవాన్ సత్యసాయి భజన మండలి ప్రారంభోత్సవం

గజవెల్లి, సెప్టెంబర్ 16

ఇక్కడ రామమందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా భజన మండలికి నిన్న ప్రారంభోత్సవం జరిగింది. హైదరాబాద్ సత్యసాయి సేవాసదన భజన బృందం కూడా నామసంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నది. భజన ప్రారంభోత్సవ సభకు గజవెల్లి బ్లాక్ సమితి అధ్యక్షులు శ్రీ ఎ. రంగారెడ్డి అధ్యక్షత వహిస్తూ సమాజవికాసానికి భజన మండలులు ఎంతో దోహదం చేకూర్చగలవన్నారు. హైదరాబాద్ సత్యసాయిసేవా సంస్థ అధ్యక్షులు శ్రీ దేశికాచారి మాట్లాడుతూ సుఖం కోసం తాపత్రయ పడుతున్న మానవునికి నిజమైన తృప్తి కలిగేది భగవదనురక్తి వల్ల నేనన్నారు. శ్రీ రఘువీరరావు మాట్లాడుతూ నామసంకీర్తనం ఒక ఉద్యమంగా గ్రామ గ్రామంలో సాగాలని తద్వారా విశ్వాసం ప్రేమ వృద్ధి పొందగలవన్నారు. బి. డి. ఓ. శ్రీ రాఘవన్ తదితర వివిధ ప్రభుత్వాధికారులు, పుర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇక్కడ కత్తిరించండి

ప్రవేశ పత్రము

లైఫ్‌బాయ్-మర్ఫీ బంతి ఎక్కడ పోటీ

కుటుంబంలో అందరికీ ఉల్లాసకరమైన వినోదం ...ఆనందింపదగిన పోటీ. లైఫ్‌బాయ్-మర్ఫీ 'బంతి ఎక్కడ పోటీ' చిత్రమును బాగా చూడండి, మీకు బంతికని పించదు—బంతి ఎక్కడుంది?

మీరు చేయవలసిందల్లా ఇంతే:

1. బంతి ఎక్కడ వున్నదని మీరు ఊహిస్తారో ఆ స్థానమునందు X ఈ గుర్తు పెట్టండి. ఈ X గుర్తులు సరిగ్గా బంతి వుండే సరియైన స్థానమునందుంటాయో వారినుండి గెలుపుదారుల ఎంపికబడతారు. 2. ఇప్పుడు, చురుకైన ఆరోగ్యవంతంగా వుండే జనులకు ఎందుకు లైఫ్‌బాయ్ ముఖ్యంగా కావలెనో తెలుపుచూ ఈ చిత్రమునకు అనువైన శీర్షికను వ్రాయండి (పదిపదములకు మించకుండా వుండవలెను). 3. ఈ వాక్యమును పూర్తి చేయండి (10 పదములకు మించకుండా) "నేను ఒక మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెననే నా అభీష్టం, ఎందుకనగా...4. ప్రతి ప్రవేశపత్రము తోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు పైమూతలను రూఢిగా జతపరచవలెను.

ఈ షరతులను శ్రద్ధగా గమనించండి:

1. మీ ఇష్టమొచ్చినన్ని ప్రవేశపత్రములను పంపండి, అయితే, ప్రతి ప్రవేశపత్రముతోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు పైమూతలను రూఢిగా జతపరచవలెను. 2. మీ పేరును, పూర్తి చిరునామాను (ఇంగ్లీషులో ఉత్తమం) అచ్చుఅక్షరాలలో అందుకు నియమింపబడిన స్థానమున వ్రాయండి. 3. అన్ని ప్రవేశపత్రములు, 1968 డిసెంబర్ 31 తేదీన మధ్యాహ్నం 12 గంటలలోగా చేరవలెను 'లైఫ్‌బాయ్-మర్ఫీ కాంటెస్ట్' పోస్టు బాక్స్ నం. 6089, బొంబాయి-1, ఈ చిరునామాకు పంపవలెను. 4. ప్రవేశపత్రములో యిటువంటి వాక్యంలో దిద్దుబాటు లేదా అస్పష్టముగా వుండే ప్రవేశపత్రములు నిరాకరింపబడును. 5. ప్రవేశములు, తపాలాలో పోయినా ఆలస్యమైనా కంపెనీ వారు బాధ్యులు కారు. ... వారి నిర్ణయమే అంతిమమైనది మరియు కట్టుబడినది. ... 6. ఏ బహుమానమునకైనా ఒకరికంటె ఎక్కువ మంది గెలుపుదారులున్నచో ... 7. మొదటి, రెండవ, బహుమానములను గెలిచిన వారి పేర్లు ఈ పోటీ ముగిసిన తేదీ తరువాత రెండు మాసములలోగా ప్రముఖ దిన వార్తా పత్రికలలో ప్రచురించబడును. గెలుపుదారులందరికీ పోస్టు ద్వారా తెలుపబడును. 8. హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ మరియు మర్ఫీ ఇండియా లిమిటెడ్ వారి ఉద్యోగులు, వారి అడ్వర్టైజింగ్ ఏజెంట్ల ఉద్యోగులు మరియు వారి కుటుంబముల సభ్యులు ఈ పోటీలో పాల్గొనరాదు. 9. ప్రవేశపత్రములను పంపవలసిన తుది తేదీ కంపెనీ వారి ఏకైక నిర్ణయమునకు మార్పు చేయబడవచ్చును.

రూ. 30,000 మించిన విలువ గల మర్ఫీ ట్రాన్సిస్టర్లను గెలవండి!

- 10 మొదటి బహుమానాలు...మర్ఫీ 'ముసాఫిర్' ■ 15 రెండవ బహుమానాలు...మర్ఫీ 'మినిమాస్టర్ 3'
- 25 మూడవ బహుమానాలు...మర్ఫీ 'మిగ్-2' ■ 100 ప్రోత్సాహక బహుమానాలు...మర్ఫీ 'మున్నా'

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యత

LIFEBUOY for health

ఆరోగ్యానికి లైఫ్‌బాయ్

పేరు ....

చిరునామా ....

....

పూర్తి .... రాష్ట్రం ....

చిత్రము గురించి లైఫ్‌బాయ్ శీర్షిక ....

పూర్తి చేయవలసిన వాక్యము "నేను మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా ....

త్వరపడండి! నేడే పాల్గొనండి! ముగింపు తేదీ: 1968 డిసెంబర్ 31

ఇక్కడ కత్తిరించండి

లింటాస్-L. 36-212 Te.

బాలల మనస్తత్వాలు, అభిరుచులను బట్టి విద్యాబోధన

కొత్త పథకం అమలు పరచనున్నట్లు రాష్ట్ర విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 16

బాలబాలికలలోని వివిధవర్గాల ప్రత్యేకావసరాలు తీర్చడానికై వారి మేధాశక్తి నిబట్టి, అనక్తి నిబట్టి వారిని వర్గీకరించే పథకాన్ని శాస్త్రీయ ప్రణాళికలో చేర్చనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ చెప్పారు.

రాజ్‌భవన్ రోడ్డులో మనోవైకల్యం గల బాలబాలికల పునరావాస కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం వెల్లడించారు. రాష్ట్రంలో ఇటువంటి కేంద్రం ప్రారంభంకావడం ఇదే ప్రథమం దీనిని ఆంధ్రప్రదేశ్ బాలల సంక్షేమ మండలి నెలకొల్పింది.

మనోవైకల్యంగల బాలబాలికలకు పునరావాసం కల్పించి, వారిని శారీరకంగాను, మానసికంగాను స్వస్థులుగా చేయడం ఈ కేంద్రం లక్ష్యం. బాలబాలికలకు మలభంగా పుట్టుకచ్చే దుర్గుణాలను నివారించడానికి నవదించిన కార్యక్రమాలను కూడా ఈ కేంద్రం చేపడుతుంది.

ఈ కేంద్రానికి రాష్ట్ర సంక్షేమ నిధి నుండి 60వేల రూపాయలు మంజూరు చేశారు.

బాలల సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్న స్థితిలో, "బాలల సమస్యల పట్ల మనం అవలంబిస్తున్న పద్ధతులు చాలా వరకు అశాస్త్రీయంగానే ఉండడం విచారకరం" అని శ్రీ నరసింహారావు అన్నారు. బాలల సంక్షేమానికి కేటాయించిన నిధులు అవసరాలకు తగినంతగా ఉండడం లేదు. బాలల సంక్షేమం కొరకు మనం చేసిన ఖర్చు చేయవలసిన దానిలో చాలా చాలా తక్కువ అని ఆయన అన్నారు.

రోగ నిరోధకశక్తి లభింపజేయని కారణంగా లక్షలాది బాలబాలికలు రోగాలకు గురియవుతున్నారని మంత్రి అన్నారు.

ప్రత్యేకమైన శ్రద్ధావకులతో విద్యాబోధన జరపడం అవసరమైన మనోవైకల్యంగల బాలబాలికలకు పునరావాసం కల్పించడానికి సరియైన చర్యలు లేకపోవడంవల్ల మంత్రి సంతోషం వెలిబుచ్చారు.

మన విద్యాబోధనా పద్ధతిని మార్చుకొన్నట్టయితే ప్రస్తుతం పాఠశాలలలో వృథాఅవుతున్న ధనం, కృషిలో చాలా భాగం ప్రయోజనకరంగా వినియోగం కాగలదని విద్యామంత్రి చెప్పారు. విద్యార్థులను వర్గీకరించడానికి ఉద్దేశించిన పథకం లక్ష్యం వివిధవర్గాల బాలబాలికలకు అవసరమైన పద్ధతిలో విద్యాబోధన జరపడమేనని ఆయన వివరించారు.

ఈ కేంద్రం రాష్ట్రంలో ఇటువంటి సంస్థలు మరికొన్నిటిని, వీలయితే జిల్లాకొక్కటి చొప్పున నెలకొల్పడం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు.

ఈ కేంద్రం నిర్వహణ బాధ్యతలతో కూడుకొన్న పని అనిచెబుతూ, దీని అభివృద్ధికి అటు ప్రభుత్వమూ, ఇటు ప్రజలుకూడా ఆర్థికసహాయం అందజేయాలని మంత్రి చెప్పారు. ఈ కేంద్రంలో ప్రస్తుతం బాలబాలికలకుగల వసతి సౌకర్యాలను త్వరలో ఎక్కువ చేయగలరని ఆశిస్తున్నానని కూడా మంత్రి అన్నారు.

ధనంకోసం ఒకేఒక సాధనంపై ఆధారపడవద్దని ఈ కేంద్రం నిర్వాహకులకు ఆయన చెప్పారు. విరాళాలకోసం ఈ కేంద్రం ధర్మసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నదని తెలిసి మంత్రి సంతోషించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఇబ్రాహీం అలీ అన్సారీ మాట్లాడుతూ ఈ కేంద్రస్థాపన మానవతకు గొప్ప సేవచేయడమని అన్నారు. ఈ కేంద్రం ప్రముఖంగా కృషిచేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. మనోవైకల్యంగల పిల్లలను ఇటువంటి కేంద్రాలలో బాగుచేయకపోతే, వారు సమాజానికి భారంగానే కాక, ప్రమాదకరంగా కూడా తయారు కావచ్చునని ఆయన అన్నారు.

రాష్ట్ర శిశు సంక్షేమ మండలి ద్వారా ఈ కేంద్రం నిర్వహణకు ఖర్చు చేయడానికై బాలసేవిక శిక్షణ పొందుతున్న అభ్యర్థులు మూడువేల రూపాయలు విరాళంగా శ్రీ అన్సారీకి సమర్పించారు.

మనోవైకల్యంగల పిల్లలకు సేవ చేయడం ఆవశ్యకత గురించి విజిలెన్స్ కమిషనర్ శ్రీ కె. ఎన్. అనంతరామన్ వివరించారు. ఈ కొత్త కేంద్రానికి అందరూ సహాయం చేయడం అవసరమని ఆయన అన్నారు.

అంతకుముందు రాష్ట్ర శిశుసంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి పి. టి. రాజు స్వాగతం చెబుతూ, మనోవైకల్యంగల పిల్లలను [illegible] పడడం, పునరావాసం కల్పించడం ప్రజల [illegible] అన్నారు. ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను కూడా ఆయన ఆవిష్కరించారు.

రాష్ట్ర శిశు సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ఠాకూర్ విహారి ప్రసాద్ మాట్లాడుతూ ఈ కేంద్రానికి ఇంకా ధనం మంజూరు చేయడం అవసరమని అన్నారు. తగినంత ధనం లభించినట్లయితే ఈ కేంద్రం దేశంలో కల్లా ఉత్తమ కేంద్రంగా రూపొందవచ్చునని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పంపిన శుభాకాంక్ష సందేశాలను ఆయన చదివి వినిపించారు.

డాక్టర్ పి తిరుమలరావు వందన సమర్పణ చేశారు.

ఈ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరైనారు. ఉత్సవం వివిధ మతాల పెద్దల ప్రార్థనలతో ప్రారంభమైంది.

త్రిగుణసేన్ సభలో కేరళ విద్యార్థుల అల్లరి

త్రివేండ్రం, సెప్టెంబర్ 16 (యు. ఎన్. ఐ)

అఖిల భారత హెడ్మాస్టర్ల మహాసభ కేరళశాఖ స్థానిక యూనివర్సిటీ కాలేజీలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌ను సన్మానించడానికి ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులు హిందీకి, త్రిగుణసేన్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ అల్లరిచేశారు.

సంఘాధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ కె. పి. కొట్టారం మంత్రికి స్వాగతం చెబుతూ మాటాడారు. తర్వాత త్రిగుణసేన్ ప్రసంగం ప్రారంభించారు. ఇంతలో విద్యార్థులు గోలప్రారంభించారు. తన ప్రసంగాన్ని విరమిస్తానని డాక్టర్ సేన్ సభాధ్యక్షత వహించిన కేరళ విద్యామంత్రి మహమ్మద్ కోయాతో సంప్రదించగా శ్రీ కోయా సభను ముగిస్తున్నట్లు ప్రకటించారు.

తర్వాత డాక్టర్ సేన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఆ సంఘటనవల్ల తనకు కోపమేమీరాలేదనీ, అది ఒక అనుభవమేనని అన్నారు.

పరిపాలనాసంస్కరణల సంఘం సిఫార్సులు

(1వ పేజీ తరువాయి)

సమన్వయం సాధించడానికి పరిశీలించడానికి ఎక్కువకాలం వినియోగించడానికి ఇది తోడ్పడుతుందని సూచించారు.

ప్రధాని నిర్వహించవలసిన ప్రధాన పాత్ర నాయకత్వం వహించడమేకాని సామాన్య పరిపాలనా వ్యవహారాలు చూడటంలేదని శ్రీ హనుమంతయ్య పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వం పనిచేసే తీరులో కూడా మార్పులను సంస్కరణలసంఘం సిఫార్సు చేసినది.

క్యాబినెట్ మంత్రులు 16మందిమధ్య పంచే మంత్రివర్గ శాఖలు ఆయా మంత్రులు నిర్వహించే ఇతరశాఖలతో సమన్వయ సంబంధంకలవిగా ఉండేటుచూడాలని క్యాబినెట్ సెక్రటరీ కార్యదర్శులు పెంచాలనికూడా సిఫార్సు చేశారు.

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సుల అమలు బాధ్యత ఉప ప్రధానికి అప్పగించాలని, పరిపాలనా నివేదిక అమలుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించాలని సిఫార్సు చేశారు.

సిబ్బంది వ్యవహారాలకు చూడటానికి సీనియర్ పదవులకు అనుభవజ్ఞులను సమర్థవంతులను నియమించడానికి సిబ్బంది శిక్షణా వ్యవహారాలు చూడటానికిగాను కొత్తశాఖలను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు. సిబ్బంది పాలనా వ్యవహారాలపై త్వరలో మరో నివేదిక సమర్పించగలమని సంఘం ప్రకటించినది.

స్వాతంత్ర్యంవచ్చిన తరువాత కేంద్ర పరిపాలనా యంత్రాంగం విపరీతంగా పెరిగిపోయినదని వ్యాఖ్యానించారు. సెక్రటేరియట్‌లో 1947లో 18శాఖలు 1957 25 శాఖలు ఉండగా నేడవి 41 శాఖలకు పెరిగాయి.

కేంద్రప్రభుత్వ సిబ్బంది సంఖ్య 61 శాతం పెరిగింది. అదనపు కార్యదర్శుల సంఖ్య 64 నుండి 205కు, ఉపకార్యదర్శుల సంఖ్య 89 నుండి 309కి, డెస్క్ ఆఫీసర్ల సంఖ్య 442 నుండి 2948 కు పెరిగినదని విమర్శించారు.

పరిపాలనా మధ్యంతరాలవారిని మాత్రమే మంత్రులుగా తీసుకోవాలని, వివిధ మంత్రులు, మంత్రిత్వశాఖలు పని చేస్తున్న తీరును ప్రధాని తరచు తనిఖీచేసి తెలుసుకుంటూ ఉండాలనికూడా సిఫార్సు చేసారు.

పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికకు శ్రీ హెచ్. వి. కామత్ భిన్నాభిప్రాయపత్రం జతచేసారు.

స్పీకర్ సంజీవరెడ్డి జపాన్ పర్యటన

టోక్యో, సెప్టెంబర్ 16 ఏపి,

లోక్‌సభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి జపానులో 6 రోజుల పర్యటన కార్యక్రమంపై నేడిక్కడికి వచ్చారు. జపాన్ ప్రధాని ఈసాకు సాటోతో ఆయన బుధవారంనాడు చర్చలు జరుపుతారు తర్వాత జపాన్ చక్రవర్తి హిరోహిటోను సందర్శిస్తారు.

శ్రీ రెడ్డి రేపు జపాన్ పార్లమెంటు స్పీకరు మిత్సుజిరో ఇషిని కలుసుకుంటారు కౌన్సిలర్లసభ అధ్యక్షుడు యూజో షిగెమ్యూనేను కూడా ఆయన రేపే కలుసుకుంటారు.

శుక్రవారంనాడు భారత దేశానికి తిరిగి రావడానికిముందు వెళ్ళను జపాన్‌లోని పారిశ్రామిక కేంద్రాలను ఆయన సందర్శిస్తారు.

బెంగాల్ డిటెన్యూల విడుదలకు సుప్రీంకోర్ట్ ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధంలో ఉంచిన ఎపి. రెహమాన్ మరి 30 మందిని విడుదల చేయవలసినదిగా సుప్రీంకోర్టు నేడు ఉత్తర్వు చేసినది. వీరిని ఐక్య సంఘటన ప్రభుత్వం అరెస్టు చేసినది.

పత్రికాసిబ్బందిసమ్మెకు సంజీవరెడ్డి సమర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (యు.ఎన్.ఐ)

ఐ.ఎన్.టి.యు.సి ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి ఒక ప్రకటన చేస్తూ తన సంస్థ పత్రికాసిబ్బందిసమ్మెను బలపరుస్తున్నదన్నారు.

వేజ్‌బోర్డు అవార్డులను అమలు పరచని మేనేజిమెంట్లను ప్రభుత్వం ప్రాసిక్యూట్ చేయవలసి ఉండెనని ఆయన అన్నారు. మేనేజిమెంట్లపై ఖరి 15వ కార్మిక మహాసభ నిర్ణయానికి ప్రతికూలంగా ఉందన్నారు.

మేనేజిమెంటూ ప్రభుత్వమూ ఇదే వైఖరిని కొనసాగిస్తే కార్మికవర్గానికి వేజ్‌బోర్డులమీద విశ్వాసమే లేకుండా పోగలదని ఆయన హెచ్చరించారు.

సికిందరాబాదులో అన్నాదురై జన్మదినం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాదు, సెప్టెంబర్ 16

ద్రవిడ మున్నేత్ర కజగం సికిందరాబాద్ శాఖ నిన్న ఇక్కడ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై జన్మదినోత్సవం జరిపింది.

శ్రీ అన్నాదురై త్వరలో ఆరోగ్యవంతులై త్వరలో మద్రాసుకు తిరిగి రావాలని సభ్యులు ప్రార్థనలు చేశారు.

గత నాలుగు దశాబ్దాలుగా దక్షిణాది ద్రవిడులకు అన్నా చేస్తున్న సేవకు శ్రీ జె. పి. కాశీనాథ్ జోహారు అర్పించారు.

సమ్మె నిర్ణయం పునరుద్ఘాటన

(1వ పేజీ తరువాయి)

విభాగాలన్నిటిని కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందని అంటే ప్రభుత్వం తన ఉద్యోగులకు సమ్మెతప్ప మరో మార్గం లేకుండా చేసిందని ఈ సమితి ఆమోదించిన తీర్మానం వివరించింది.

సమ్మె చేయరాదని మరికొన్ని సిబ్బంది సంఘాల ప్రకటన

సెప్టెంబర్ 19వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనరాదని మరి కొన్ని రైల్వేలు, తంతితపాలాశాఖ, ఇతర కేంద్ర ప్రభుత్వశాఖల సిబ్బంది సంఘాలు నేడు ప్రకటించాయి.

ఈ నిర్ణయాలు ప్రకటితమైన తరువాత, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఒక ప్రకటనచేస్తూ, ఈ సమ్మెకు రాజకీయ ఉద్దేశాలున్నాయని చాలా మంది ఉద్యోగులు గుర్తించడం హర్షదాయకమని అన్నారు.

ఉద్యోగుల పట్ల తనకు సానుభూతి ఉన్నదని, "వారిని సంతృప్తి పరచడానికే మేమంతా ప్రయత్నిస్తున్నా"మని కూడా శ్రీ నిజలింగప్ప అన్నారు.

అయితే "మనకు డబ్బు ఎక్కడ నుండి లభిస్తుంది" అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగులలో తెలివైన వారు ఇతరుల గురించి కూడా ఆలోచించాలని "మన ప్రజలలో చాలా మందిని పైకి తేవలసి ఉన్న"దని ఆయన అన్నారు.

ఆర్డినెన్సు చెల్లదనడానికి సుప్రీంకోర్టులో రిట్

ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు చెల్లదని సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు పార్లమెంటు సభ్యుడు, అఖిలభారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ చెప్పారు. అత్యవసర పరిస్థితిని, రక్షణ నిబంధనలను రద్దుచేసిన తరువాత ఈ ఆర్డినెన్సును జారీ చేయడానికి వీలులేదని శ్రీ బెనర్జీ కాన్పూర్‌లో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పారిశ్రామిక వివాదాలు ఆర్డినెన్సుల ద్వారాగాని, క్రమశిక్షణా చర్యలు గైకొంటామన్న బెదిరింపులద్వారాగాని పరిష్కారం కాజాలవని గుజరాత్ హింద్ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ నటవర్ లాల్ షా అహమదాబాద్‌లో ప్రకటించారు.

పార్లమెంటు సభ్యుడు, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] నిన్న [illegible] లో [illegible] ప్రాయమే ప్రకటించారు. అవసరాలన [illegible] తీర్పుగల వేతనం కావలెనన్న కోరికపై "బలప్రదర్శన"కు దిగవద్దని మధ్యవర్తి పరిష్కారానికి అంగీకరించాలని ఆయన ప్రధానికి, హోమ్‌మంత్రికి విజ్ఞప్తి చేసారు.

కేరళమంత్రుల విమర్శ

కేంద్రప్రభుత్వం ఈ సమస్యపట్ల అవలంబిస్తున్న వైఖరివల్ల పరిస్థితి మరింత విషమిస్తున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కేంద్రప్రభుత్వం గైకొంటున్న "దమనచర్యలు క్రూరమైనవి, అప్రజాస్వామికమైనవి" అని కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ థామస్ అన్నారు.

ఆర్డినెన్సు ఉపసంహారణకు విజ్ఞప్తి

సమ్మెను నిషేధిస్తూ జారీచేసిన ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలని హింద్ మజ్దూర్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మహేశ్ దేశాయి నేడు బొంబాయిలో విజ్ఞప్తి చేశారు.

భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకుని ప్రకటన

ఒకటి రెండు సిబ్బంది సంఘాలు చేరకపోయినా, సమ్మెజయప్రదంకాక తప్పదని భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. బి. ఠెంగ్డి నేడు పాట్నాలో అన్నారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాల నాయకుల ఆరోపణ

ప్రభుత్వం అసాధారణాధికారాలు స్వీకరించి సెప్టెంబర్ 19వ తేదీన ఉద్యోగులు జరపనున్న నిరసనసమ్మెను అణచి వేయడానికి ప్రయత్నిస్తున్నదని కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీల నాయకులు ఆరోపించారు.

ప్రభుత్వానికి పరిశ్రమల యజమానుల మద్దతు

పరిశ్రమల యజమానుల అఖిల భారతసంఘం 19వ తేదీన సమ్మెజరపాలన్న ప్రభుత్వోద్యోగుల నిర్ణయాన్ని నిరసిస్తూ, సమ్మెను నిషేధించే ఆర్డినెన్సును సమర్థించింది.

ప్రభుత్వోద్యోగుల సంఘాల నాయకులు కొందరు స్వార్థ ప్రయోజనాలను సాధించుకోవడం కోసం గాక, అధికారం సంపాదించుకోవడానికి [illegible] కోరికలు కోరుతున్నారని [illegible] అధ్యక్షుడు [illegible] సభ్యుడు శ్రీ బాబూ [illegible] రాయ్ ఎమ్. శరాయ్ బొంబాయిలో ఒక ప్రకటన చేశారు.

సమ్మె చేయరాదని వాసవదా విజ్ఞప్తి

సమ్మె చేయాలన్న విజ్ఞప్తిని లక్ష్యం చేయరాదని కేంద్రప్రభుత్వోద్యోగులను భారత రైల్వేలసిబ్బందిజాతీయసమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. వాసవదా విజ్ఞప్తి చేశారు.

పూనాచా ప్రకటన

రైల్వే అధికారులకు, సిబ్బందికిమధ్య సంబంధాలు చాలా బాగానే ఉన్నాయని, 19వ తేదీన జరగనున్న సమ్మెలో రైల్వేలసిబ్బంది పాల్గొనగలదనడానికి తనకు కారణం కనిపించడంలేదనిమంత్రి శ్రీ సి. ఎమ్. పూనాచా నేడు పాట్నాలో చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఎన్.జి.వో ల సంఘం విజ్ఞప్తి

సమ్మె జరిగే రోజున కేంద్ర ప్రభుత్వోద్యోగులకు బదులుగా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తే ఆ ఆదేశాన్ని పాటించరాదని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో ల సంఘం కార్యవర్గం ఒక తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది.

ఆగకుండా 177 గంటలు సైకిల్ తొక్కడం పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్, సెప్టెంబర్ 16

సికింద్రాబాద్‌లోని ఆదయ్య నగర్‌లో గత ఆదివారంనుండి ఆగకుండా సైకిల్ తొక్కడం ప్రారంభించిన శ్రీ జోసెఫ్. పి. లోరెన్ నిన్న ఉదయం 7-05కు 177 గంటలసేపు సైకిల్ తొక్కడం పూర్తి చేసారు. శ్రీ జోసెఫ్ 8వ తేదీ ఉదయం జనసంక్షేమమంత్రి సమక్షాన సైకిల్ తొక్కడంప్రారంభించారు.

శ్రీమతి సుమిత్రా మాధవరెడ్డి నిన్న జోసెఫ్‌కు బహుమతిఅందజేసారు.

దొంగ రవాణాను అరికట్టడానికి భారత నేపాల్ సమాలోచనలు

ఖాట్మండూ, సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ)

భారత-నేపాల్ దేశాల మధ్య 1960లో కుదుర్చుకొన్న వాణిజ్య-రవాణా ఒడంబడిక అమలులోకివస్తున్న ఇబ్బందుల గురించి ఉభయదేశాలు నేడు సమాలోచనలు జరిపాయి.

వాడు కస్టమ్‌ని తిరిగి ప్రవేశపెట్టకూడా ఉండడానికి భారత దేశం అంగీకరించింది. అయితే దిగుమతి దారులు దాఖలుచేయవలసిన పత్రాలను భారత కస్టమ్స్‌శాఖకు అప్పగించాలని భారత ప్రతినిధులు కోరారు.

దొంగరవాణాను నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకోవడానికి ఉభయపక్షాలూ అంగీకరించాయి.

నేపాల్‌లో తయారయ్యే వస్తువుల రవాణాగురించి కూడా ఆలోచించారు.

వాహనాల రాకపోకల గురించి అధికారులు మళ్ళీ మాట్లాడుతారు.

తిరిగి త్వరలో సమావేశం కావాలని ఉభయదేశాల ప్రతినిధి వర్గాల సభ్యులు అభిప్రాయపడారు.

తర్వాతమరో రెండు నెలలలోపమావేశం జరుగవచ్చునని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. డి. దయాళ్ అన్నారు.

నేపాల్ మూడవదేశంనుండి వస్తువులను దిగుమతి చేసుకోవడం తగ్గించుకోనగలదని ప్రతినిధి సభ్యులు ఆశిస్తున్నారు.

చర్చల అనంతరం వెలువరచిన సంయుక్త ప్రకటన ఈ శాలను వెల్లడి చేసింది.

నేపాల్‌లో దొరికే ముడిసరుకులతో తయారుచేసే వస్తువులను భారతదేశంలో సుంకాల వర్తింపు నుండి మినహాయించగలమని భారతదేశం నేపాల్‌కు హామీ యిచ్చింది.

బెల్జియం, పశ్చిమ జర్మనీదేశాలనుండి దిగుమతులు చేసుకోవడానికి కలకత్తా నౌకా కేంద్రాన్ని వినియోగించుకోనిచ్చే విషయంలో బ్రసెల్స్‌లోను బాన్‌లోను ఉన్న భారత నేపాల్ రాయబారులు సమాలోచనలు జరుపాలని తర్వాత తమ ప్రభుత్వాలకు సూచనలు చేయాలని నిర్ణయించారు.

గోదావరి ఖనిలో సమ్మె విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 16

సింగరేణి గనులలోని గోదావరి ఖనిలో బొగ్గు పగుల గొట్టడంలో కొత్త పద్ధతి ప్రవేశపెట్టడంపట్ల నిరసనగా యీ నెల 8న ప్రారంభించిన సమ్మెను కార్మికులు నిన్న విరమించారు.

కోల్ కట్టర్ల సమ్మెవల్ల 2 వేలమంది కార్మికులను లేఆఫ్ చేసారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలలో కార్మికులకు, యజమానుల ప్రతినిధులకు మధ్య యథాతథ పరిస్థితి కొనసాగించడానికి ఒప్పందం కుదిరింది.

ఇరాక్ ప్రతినిధుల వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (పి.టి.ఐ)

ఇరాక్ వాణిజ్యప్రతినిధివర్గం సభ్యులు నేడు కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ షఫీమహమ్మద్ ఖురేషీని, వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్‌ను కలుసుకున్నారు.

ఈ వాణిజ్య ప్రతినిధివర్గంతో చర్చల ఫలితంగా కుదరబోయే కొత్త ఒప్పందం ఉభయదేశాలకు లాభకరంగా ఉండగలదని ఉపమంత్రి, ప్రభుత్వకార్యదర్శి ఆశాభావం ప్రకటించారు. ఒప్పందంపై రేపు సంతకాలు జరగవచ్చు.

మధ్యప్రదేశ్ శాసనసభ్యుని రాజీనామా

భోపాల్, సెప్టెంబర్ 16

సారంగగఢ్ రాజానరేశ్ చంద్రసింగ్ తమ శాసన సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు మధ్యప్రదేశ్ విధానసభ స్పీకర్ శ్రీ కె. ఎ. పాండే నేడు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
శ్రీశైలంహైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు
మెకానికల్ సర్కిల్
టెండర్ నోటీస్ నెం.టి పి/42/68కి
గడువు పొడిగింపు

"శ్రీశైలండామ్‌కు కేబుల్ వేక్‌వే, సరఫరా, కట్టడం, కమీషనింగ్" పనికి టెండర్లు స్వీకరించే ఆఖరు తేదీ 27-12-68 మధ్యాహ్నం 3-00 గంటల వరకు పొడిగించనైనది. ఆ రోజు సాయంత్రం 4-00 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ షెడ్యూల్, ఇతర డాక్యుమెంట్లు యీ కార్యాలయంలో 16-10-68 నుండి 27-12-68 మధ్యాహ్నం 1-00 గంట వరకు పని వేళల్లో పొందవచ్చును.

ఎస్. జి. మాధవన్
సూపరింటెండింగ్ ఇంజనీర్
పిడబ్ల్యుడి: మెకానికల్ సర్కిల్
శ్రీశైలం ప్రాజెక్టు

ప్రశ్న

ప్రభుత్వోద్యోగులు చేయవలసినదేనా?

సెప్టెంబరు 19వ తారీకున కేంద్ర ప్రభుత్వోద్యోగులు తలపెట్టిన లాంఛన ప్రాయపు సమ్మెలో నాలుగు ప్రధానమైన అభ్యర్థనలున్నాయి.

1. మూల వేతనంతో కరువుభత్యం విలీనం చేయటం:
2. అవసరాలకనుగుణంగా కనీస వేతనం:
3. ధరలు పెరుగకుండా వాటిని పూర్తిగా స్తంభింపజేయడం.
4. అసమర్థత సందేహాస్పదమైన నిజాయితీ కారణాలుగా 50 ఏళ్లకే ఉద్యోగులను పదవీ విరమణను చేయించే ప్రతిపాదనను ఉపసంహరించటం.

వాస్తవ పరిస్థితి

ఈ కోరికలలో దేనినీ ప్రభుత్వము వీలుకాదు అని త్రోసిపుచ్చలేదు.

ఈ నాలుగు కోరికలకు సంబంధించిన వాస్తవ పరిస్థితి ఇది:

1. మూల వేతనంతో కరువుభత్యం విలీనం చేయటం ...ఈ విషయమై సంప్రదింపులు జరుపవచ్చునని, అవసరమైతే మధ్యవర్తిత్వానికి నివేదించవచ్చునీ, ప్రభుత్వం స్పష్టంగా తెలియ చేసింది

2. ధరలు పెరుగకుండా వాటిని పూర్తిగా స్తంభింప జేయడం ...ఈ విషయం సంయుక్త సంప్రదింపుల సంఘం పరిశీలన జరుపుతున్నది

3. అసమర్థత, సందేహాస్పదమైన నిజాయితీ కారణాలుగా ఉద్యోగులచే 50 ఏళ్లకే పదవీ విరమణ చేయించే ప్రతిపాదనను ఉపసంహరించటం ...ఈ విషయమై ప్రభుత్వం, ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపింది. వారు వ్యక్తం చేసిన అభిప్రాయాల దృష్ట్యా ఈ విషయం ప్రభుత్వం మరలా పరిశీలిస్తుంది

4. అవసరాల కనుగుణంగా కనీస వేతనం. ...సాంఘికాదర్శాల దృష్ట్యా ఇది నిరాకరింపదగినది కాదని ప్రభుత్వం అంగీకరించింది. పారిశ్రామికరంగంలోనూ, వ్యవసాయరంగంలోనూ, ఇంకా ఇతర రంగాలలోనూ పనిచేస్తున్న కార్మిక వర్గాల నన్నింటిని విడిచిపెట్టి కేవలం కేంద్ర ప్రభుత్వోద్యోగులను మాత్రమేదృష్టిలో పెట్టుకొని ఈ విషయం పరిశీలించటం న్యాయం కాదు. విస్తృత ప్రాతిపదికపై ఇప్పటికే కార్మిక విషయాల జాతీయ సంఘం ఈ విషయమై పరిశీలన జరుపుతున్నది

అవసరం లేదు

"ఈ ఇప్పుడు సమ్మెకు పూనుకోవటంతో ప్రస్తుత పరిస్థితులను ఉపేక్ష పూర్వకంగా తారుమారు చేయడమవుతుంది. ఇరుపక్షాలవారు ఏ అంగీకారానికి రాలేకపోయే పరిస్థితి ఏర్పడవచ్చు"

—ఇందిరా గాంధి

DAVP 68/31

ఆదిలాబాద్ జిల్లాలో 17 కోట్ల కలప నష్టం

అక్రమ సేద్యానికై అడవుల నిర్మూలన

ఆదిలాబాద్, సెప్టెంబర్ 16

ఆదిలాబాద్ జిల్లాలో అడవులలో టేకు చెట్లను నిర్మూలించి అక్రమంగా వ్యవసాయం చేస్తున్నందువల్ల దాదాపు 17 కోట్ల రూపాయల విలువగల అటవీ సంపదకు నష్టం సంభవించినదనీ, 75 వేల ఎకరాల విస్తీర్ణంగల ప్రాంతంలో అడవులను నిర్మూలించారని అటవీశాఖ ప్రధానాధికారి శ్రీ వి. యస్. రావు వెల్లడించారు.

అటవీ శాఖామంత్రి శ్రీ తోటరామస్వామి ఇటీవల ఈజిల్లాను సందర్శించినప్పుడు ఆయనకు సమర్పించిన నివేదికలో ఈ వివరాలు తెలియజేసారు.

ఈ జిల్లాలో అడవులను ఈ విధంగా నిర్మూలించి అక్రమంగా సేద్యం చేస్తున్న ప్రాంతాలను శ్రీ తోట రామస్వామి సందర్శించారు. దట్టమైన అడవులమధ్య ప్రాంతంలో టేకు, మద్ది మొదలగు విలువైన కలపను దగ్ధం చేసిన పెక్కుచోట్లను చూచి ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు.

పరిసోద్దులో మహారాష్ట్ర ప్రాంతం నుండి గిరిజనేతరులు ఆదిలాబాద్ జిల్లాలో దట్టంగా అడవులు ఉన్న ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి రాత్రివేళలో చెట్ల బెరడును ప్రోగుచేసి నిప్పంటించి ఆ ప్రాంతంలోని చెట్లను కాలబెట్టి ఆ తరువాత గొడ్డళ్ళతో నరికి కూలగొట్టుతున్నారనీ, ఆ తరువాత ఆ భూమిని చదునుచేసి అక్రమంగా సేద్యం చేస్తున్నారనీ, తాము గిరిజనులమని చెప్పుకొంటూ శిస్తువేసి ఉన్నారనీ ఈ పద్ధతి నిరాటంకంగా కొనసాగుతున్నదని శ్రీ వి. యస్. రావు సమర్పించిన నివేదికలో తెలియజేశారు.

ఈ విధంగా ఆక్రమించుకున్న భూఖండాల చుట్టూ ఉన్న చెట్లను నిర్మూలించి విస్తరింపజేస్తూ అదనంగా భూమిని ఆక్రమిస్తున్నారని, వడ్డీ వ్యాపారులు వచ్చి ఈ భూములను తాకట్టు పెట్టుకొని క్రమంగా ఆక్రమించుకొంటున్నారనీ అంతటితో ఈ గిరిజనేతరులు మరో చోట అడవులను నిర్మూలించి సేద్యం ప్రారంభిస్తున్నారనీ వివరించారు.

ఈ విధంగా భూములు ఆక్రమించుకున్న గిరిజనేతరుల వద్ద నుండి అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్న మధ్య దళారీ వర్గ మొకటి తయారైనదనీ, ఈ భూములకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పి పై తరవి ఖర్చుల పేరట డబ్బు వసూలు చేసి తాకేస్తున్నారనీ తామేదో ప్రజలకు సేవచేస్తున్న ప్రజానాయకుల మని చెప్పుకోవగిస్తున్నారని ఈ నివేదికలో వివరించారు.

ఈ జిల్లాలో అడవుల అక్రమణను గురించిన సమస్యలపై అటవీ శాఖా మంత్రి శ్రీ తోటరామస్వామి ఈ జిల్లా అధికారులతో చర్చించారు. 1964 సంవత్సరం తరువాత తగా అడవులను అక్రమించుకున్న వారందరినీ నిర్దాక్షిణ్యంగా తొలగించాలని మంత్రి ఈసందర్భంలో సూచించినట్లు తెలిసినది.

గిరిజనుల తొలగింపు

అడవుల పెంపకం, తోటల పెంపకం కోసం అటవీ శాఖవారు ఖామాయపేట ప్రాంతంలో స్వాధీనం చేసుకొన దలచిన భూములలో నివసిస్తున్న గిరిజనులకు దీనికి ప్రత్యామ్నాయంగా ఇతర చోట్ల భూములు కేటాయించాలని ఉట్నూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ లింగం చర్చల సందర్భంలో చేసిన విజ్ఞప్తిని అటవీశాఖ అధికారులు అంగీకరించారు.

అనంతపురం జిల్లా ప్రముఖులతో కేంద్ర బృందం చర్చలు

అనంతపురం సెప్టెంబర్ 16

కరువు నివారణకుగాను పదిమంది పదిహేను సంవత్సరాల కాలంలో అమలు జరిగే దీర్ఘకాల ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయగలదని కరువు ప్రాంతాల పర్యటన సందర్భంలో ఇక్కడికి వచ్చిన కేంద్ర అధికార బృందం నాయకుడు శ్రీ పాతే నిన్న ఇక్కడ చెప్పారు.

హిందుపురంలో శ్రీ పాతే జిల్లా కలెక్టరు సు పరిషత్తు అధ్యక్షుడినికలుసుకొని కేంద్ర బృందం చర్చలు జరిపారు.

రెండు వందల మంది స్త్రీ పురుషులు చిరిగిన గుడ్డలతో కన్నీళ్లతో శ్రీ పాతేను కలుసుకొని తమదయనీయ స్థితిని వివరించారు.

జిల్లాలో కరువు పరిస్థితిని ఎదుర్కోవడానికి రూపొందించిన ఒక బృహత్తర ప్రణాళికను జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అంజనరెడ్డి, శ్రీ పాతేకు సమర్పించారు.

శ్రీ పాతే నేడు కర్నూలులో అధికార, అనధికార ప్రతినిధులను కలుసుకొంటున్నారు.

ఒలింపిక్ పోటీల సందర్భంలో ప్రత్యేక తపాలా యేర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16

మెక్సికోలో జరిగే ఒలింపిక్ పోటీలలో పాల్గొనే భారత బృందాలకు ఉత్తరాలు మొదలైనవి వేగంగాను సక్రమంగాను చేరేందుకుగాను ప్రత్యేక యేర్పాటు చేయబడినాయి. అక్టోబరు 12 నుంచి 27 వ తేదీవరకు ఒలింపిక్ పోటీలు జరుగుతాయి.

మెక్సికో ఒలింపిక్ గ్రామంలో బట్వాడా చేయవలసిన టపావిషయంలో మెక్సికోలోని తపాలాశాఖాధికారులు గుర్తు పద్ధతిని అనుసరిస్తున్నారు. పోటీల సమయంలో వాటిలో పాల్గొనేవారు చాలామంది ఆ గ్రామంలో నే వుంటారు. భారత ప్రతినిధి వర్గానికి "56" నంబరు కేటాయించబడింది.

అటగాండకు, భారతీయ బృందంలోని ఇతర సభ్యులకు ఉత్తరాలు వ్రాయదలచినవారు చిరునామాలో నెం. "56" ను ఉపయోగించాలని తంతి, తపాలా శాఖ ఒక ప్రకటనద్వారా సలహా యిచ్చింది.

4 వేల మీటర్ల మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చాలని ప్రభుత్వయోచన

రైల్వేమంత్రి శ్రీ పూంచా ప్రకటన

గోరఖ్ పూర్, సెప్టెంబర్ 16 (యు.ఎన్.ఐ)

దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య మరి వేగంగా నడచే రైళ్ళను వేసేందుకు వీలుగా సుమారు 4 వేల మీటర్ల మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చనున్నట్లు రైల్వేశాఖ మంత్రి శ్రీ సి. యం. పూంచా నిన్న ఇక్కడ తెలిపారు.

ఈ పథకానికి 170 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అంచనా వేశారు. దేశంలోని 60 వేల కిలో మీటర్ల రైలు మార్గంలోనూ 6 వేల మీటర్లకు పైగా కల మార్గంలో ఎలక్ట్రిక్ రైయిన్లు వేశారు.

నిధుల కొరతకు తోడు విద్యుచ్ఛక్తి కొరతకూడా ఏర్పడడంవల్ల ఎలక్ట్రిక్ రైళ్ళను ప్రవేశపెట్టే పథకం త్వరితగతిన అమలు కావడంలేదు. ఢిల్లీ – హౌరా మార్గాన్ని మొత్తం విద్యుదీకరణ చేయడానికి మరికొంత కాలం పడుతుందని మంత్రి చెప్పారు.

అమిత మైన వేగంతో నడచే రైళ్ళను నడపాలంటే రైలు మార్గాన్ని పటిష్టం చేయాలి. దానికిగాను నాలుగవ ప్రణాళికలో 50 కోట్ల రూపాయలు ప్రత్యేకించాలని సంకల్పించినట్లు ఆయన చెప్పారు.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (యుఎన్ఐ)

హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ గా ఆహారధాన్యాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. వి. సేన్‌ను నియమించినట్లు తెలుస్తున్నది.

డాక్టరవండి.

పోస్టుద్వారా హోమియో పతి చదివి ఎమ్.డి.హెచ్ డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసులకు దరఖాస్తు పంపండి.

HIND HOMEOPATHIC COLLEGE (ABS), Sonepat (Haryana).

దసరా పండుగకు

జార్జెట్ ప్రింటెడ్ * స్వీట్ ప్రింటెడ్ అస్సామ్‌సిల్క్ * కాప్ మిలన్ * కోరాటన్ ఫోయ్ * వెంకటగిరి

చీరెలు

అందమైన అధునాతనమైన నమూనాలు,

ఆకర్షణీయమైన రంగులలో డ్రెస్ వస్త్రాలు

క్వీన్స్ సిల్క్ ప్యాలెస్

117, ఎమ్. జి. రోడ్, సికిందరాబాద్

ఫోన్: 75606

(Khan & Sons)

అవినీతికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగికి కఠిన జైలు శిక్ష

మద్రాసు, సెప్టెంబరు 16

మద్రాసులో భారత ప్రభుత్వానికి చెందిన వినోదయాత్రా వ్యవహారాల కార్యాలయంలో పూర్వం అకౌంటెంటుగా పనిచేసిన ఎస్. రాముడుకై నమ్మక ద్రోహానికి, అవినీతికి పాల్పడినందుకుగాను ఒక సంవత్సరం కఠిన జైలు శిక్ష, 500 రూపాయల ఆదిమాన విధించారు. ఈ కేసువిషయమై మద్రాసులోని అదనపు ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ ఎమ్. ఎన్. సారంగపాణి విచారణ జరిపి, తీర్పు చెప్పారు.

ఈ ఉద్యోగి 1963 జూలై–1964 జూలై మధ్యకాలంలో 8,800 రూపాయలవరకు ప్రభుత్వధనం దుర్వినియోగం చేశాడని నేరారోపణ జరిగింది. మద్రాసులోని నేరపరిశోధన కేంద్ర సంస్థ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఆర్. నటరాజన్ కేసు ఈ విషయమై దర్యాప్తు జరిపారు.

మెదక్ జిల్లాలో భూగర్భ జలాల అన్వేషణ

సంగారెడ్డి, సెప్టెంబర్ 16

మెదక్ జిల్లాలో భూగర్భ జలాల అన్వేషణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ భూగర్భ శాస్త్ర విభాగం సహకారంతో ప్రారంభించినది.

అనిజ మిశ్రిత భూముల ప్రాంతాలలో భూగర్భ జలసంపదను కనుగొనేందుకు ఇదివరకే ఈ పరిశీలనా పథకం హైదరాబాదుజిల్లాలో ప్రారంభించ బడినదనీ ప్రస్తుతం మెదక్ జిల్లా జహీరాబాదు ప్రాంతానికి విస్తరింపచేశామనీ ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్రాచార్యుడు శ్రీ వి.ఎల్.ఎస్. భీమశంకరం తెలియజేసారు.

ఈ పరిశీలక బృందంలో నాయకత్వం వహిస్తున్న శ్రీ భీమశంకరంతోపాటు శ్రీయుతులు ఎన్. ఎస్. వనంగే యు. బిందుమాధవ్, మరియు భూగర్భ జల పరిశోధక నిపుణుడు శ్రీ కె.వి. రంగారావు ఉన్నారు.

ఈ సర్వే పని చేసేది జహీరాబాదులో ప్రత్యక్ష నిదర్శనం ద్వారాను తాము ఉపయోగిస్తున్న వివిధ శాస్త్రీయ సాధనాలను చూపించడం ద్వారాను పరిశీలక బృంద సభ్యులు వివరించారు. ఈ ప్రదర్శనలను జిల్లా కలెక్టరు శ్రీ వి. వి. రామారావు రైతులు మున్నగువారు తిలకించారు.

పరిశోధన ఫలితాలను అంచనా వేయడానికి వీలుగా, రైతులకు భూగర్భజల సంపదను అందించే దృష్ట్యా తాము పరిశోధించి నిర్ణయించిన ప్రదేశాల్లో వెంటనే బావులను త్రవ్వించాలని పరిశీలక బృందం భావిస్తున్నది. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి.వి. బ్రహ్మయ్య పరిశీలక బృందంవారికి కావలసిన సహాయ సహకారాల నందజేస్తున్నారు. భూగర్భ జలాలను పైకి తెప్పించేందుకు కావలసిన యంత్రాలను సమకూర్చడానికి జిల్లా కలెక్టర్ శ్రీ రామారావు కృషి చేస్తున్నారు.

రాజమండ్రి పాలప్రాజెక్టు మార్చి నాటికి పూర్తి

రాజమండ్రి, సెప్టెంబర్ 16 (పి.టి.ఐ)

వచ్చే సంవత్సరం మార్చిలోగా రాజమండ్రి పాలసరఫరా ప్రాజెక్టు పూర్తి కాగలదని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన పూర్తి యంత్రాలు, ఇతర పరికరాలు అప్పటికి రాగలవని, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ సి. కృష్ణారావు ఇక్కడ చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లా సహకార పాలవిక్రయ సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో డాక్టర్ కృష్ణారావు పై విధంగా అన్నారు.

మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

ఒక్క నెలలో 27 లక్షల రూపాయల వ్యాపారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16

జూలై నెలలో ప్రయివేటుఖాతాలో అయితేనేమి, ప్రభుత్వఖాతాలో అయితేనేమి భారత విదేశీ వాణిజ్యం 27,201 లక్షల రూపాయల విలువమేరకు జరిగింది. మనదేశంనుంచి 118,17 లక్షల రూపాయల విలువమేరకు సరుకులు దిగుమతి అయాయి. 153,84 లక్షల రూపాయల విలువమేరకు సరుకులు దిగుమతి అయాయి. వాణిజ్య సమాచార గణాంక వ్యవహారాల విభాగం ఇన్నటి వరకు అందిన సమాచారాన్నిబట్టి ఈ ఈ విషయాలు తెలియజేసింది. అయితే ప్రభుత్వ ఖాతాలో దిగుమతులు–ముఖ్యంగా ఆహారధాన్యాల దిగుమతి విషయంలో పూర్తి వివరాలు ఇంకా అందలేదు.

యాజమాన్య, కార్మిక వర్గాల మధ్య ఐదేళ్ళ వరకూ రాజీ ముఖ్యం

నాలుగవ ప్రణాళికా విజయానికై గోరే సూచన

పూనా, సెప్టెంబర్ 16 (పి.టి.ఐ)

నాలుగవ ప్రణాళిక విజయవంతం కావాలంటే యాజమాన్య వర్గాలకూ, కార్మిక వర్గాలకూ మధ్య ఐదేళ్ళపాటు రాజీకుదరడం అవసరమని పి.యస్.పి నాయకుడు శ్రీ ఎన్.జి. గోరే సూచించారు.

అకాలంలో ఎట్టి వివాదం ఉత్పన్నం కాకుండా ఆ రెండు వర్గాల మధ్య రాజీకుదరడం ముఖ్యమని నిన్నఇక్కడ ఒక గోష్టిలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

ఆర్టిఫిసెర్ అప్రెంటీసు రిక్రూట్మెంటు

హైదరాబాద్, సెప్టెంబర్ 16

భారత నౌకాదళంలో ఆర్టిఫిసెర్ అప్రెంటీసుల అవసరంవున్నది. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు నాలుగు సంవత్సరాలపాటు శిక్షణపొందవలసి వుంటుంది. వారు 1951 జూలై 28 1954 జనవరి 22 వ తేదీల మధ్యకాలంలో జన్మించినవారై వుండాలి. తగు శారీరకఅర్హతలు కలిగివుండాలి.

భారతదేశంలోని వివిధ ప్రదేశాలతో పాటు, సికింద్రాబాదులోని బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయంలో సెప్టెంబరు 25– అక్టోబరు 26 వ తేదీల మధ్య అభ్యర్థులకు ఇంగ్లీషు, లెక్కలు, జనరల్ సైన్సులలో పోటీపరీక్ష జరుగుతుంది.

రాత్రిపూట పనిచేసే పోస్టాఫీసుల సంఖ్యను రెట్టింపుచేసే యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16

నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాత్రిపూట పనిచేసే తపాలా కార్యాలయాలసంఖ్య ప్రస్తుతంకంటె దాదాపు రెట్టింపు అవుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆరంభంలో ఇట్టి తపాలా కార్యాలయాలు 80 మాత్రమే ఉన్నాయి. రాత్రిపూట పనిచేసే తపాలా కార్యాలయాలు మరో 80 దాకా ఏర్పాటు చేయాలని తంతి, తపాలాశాఖ ఉద్దేశిస్తున్నది. ఈ కార్యాలయంలో వారంలో అన్నిరోజులలో ఉదయం 8 గం. నుండి రాత్రి 8 గం. 30 ని.ల దాకా పనిచేసారు. ముమ్మందిగా ఏ రాష్ట్రాల రాజధానినగరాలలో [illegible] కార్యాలయాలు ఏర్పాటుచేయా[illegible]

63 మంది భారతీయులకు ఫ్రెంచి స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16

ఫ్రెంచి ప్రభుత్వం మన దేశంలో భారతీయులు వివిధశాస్త్రాలలో ఉన్నతాధ్యయనం కొనసాగించేందుకూ ప్రత్యేక శిక్షణ పొందేందుకుగాను 63 స్కాలర్ షిప్పులు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందునిమిత్తం దరఖాస్తుపెట్టే అభ్యర్థులకు ఫ్రాన్సుదేశభాషలో మంచి పరిజ్ఞానం ఉండడం కూడా అవసరం. వారు తమకు ఆభాషా పరిజ్ఞానం ఉన్నట్లు ధృవీకరించే పత్రాలు దరఖాస్తులతో జతపరచి పంపాలి. వారికి ఆ భాషా పరిజ్ఞానం ఏమేరకు ఉన్నది తెలుసుకొనేందుకు మౌఖికపరీక్షలు నిర్వహిస్తారు. అందువల్ల వారు ఫ్రాన్సుదేశ భాషలో మంచి ప్రావీణ్యం సంపాదించడానికి గట్టిగా కృషి చేయడం అవసరం. వివిధ విశ్వవిద్యాలయాలలో ఈ భాషాధ్యయనం చేయడానికి సదుపాయాలున్నాయి. దీనికితోడు ఫ్రాన్సు రాయబార కార్యాలయంకూడా బొంబాయి కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీలలో కూడా ఇందునిమిత్తం ప్రత్యేక పాఠ్యాలు కల్పించింది.

మహబూబ్‌నగర్‌లో కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 16

ఈ నెల 19 వ తేదీన కేంద్రప్రభుత్వోద్యోగులు ఇక్కడ ఊరేగింపు జరిపారు. 19 వ తేదీన జరుగనున్న సమ్మె సందర్భంలో కేంద్రప్రభుత్వోద్యోగులు ఈ ప్రదర్శన జరిపారు. ప్రదర్శనం అనంతరం జరిగిన సభలో రైల్వేసిబ్బంది నాయకులు తపాలాసిబ్బంది నాయకులు ప్రసంగించారు.

19 వ తేదీన సమ్మెలో పాల్గొనాలని నిన్న ధృఢనిర్ణయాన్ని పునరుద్ఘాటి[illegible]

సింగరేణి పంచాయితీ కార్యాలయ భవనం శంకుస్థాపన

కొత్తగూడెం సెప్టెంబరు 16

యిల్లెందు పంచాయతీ సమితికి చెందిన సింగరేణి గ్రామములో యిటీవల సమితి అధ్యక్షులు శ్రీ నుగ్గల సత్యనారాయణ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. 7 వేల రూపాయల వ్యయంతో ఈ భవనం నిర్మిస్తున్నారు. గ్రామసర్పంచ్ శ్రీ కాకెపల్లి. వీరయ్య బి. డి. ఓ. శ్రీ బి. వి. యల్. నరసింహారావు, సమితి సభ్యులు, గ్రామ ప్రముఖులు యీ శంకుస్థాపనోత్సవంలో పాల్గొన్నారు.

అబ్దుల్ సత్తార్ హత్య కేసులో నిందితులు జామీనుపై విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, సెప్టెంబర్ 16

అబ్దుల్ సత్తార్ అనేవ్యక్తిని ఆగష్టు 28 వ తేదీన హత్యచేసినట్లు ఆరోపణకు గురియైన శివలాల్, పూరణ్ సింగ్‌లు తమను జామీనుపై విడుదలచేయాలకోరుతూ పెట్టుకున్న దరఖాస్తును సికింద్రాబాద్ ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి విచారించి, వారు మహంకాళి పోలీస్ సర్కిల్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంతాల వెలుపలకు వెళ్ళరాదనే షరతుపై జామీను మంజూరుచేశారు. నిందితులపక్షాన న్యాయవాది శ్రీ శంకరరావు బిలోలికర్ వాదించారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి నార్వే రుణ సహాయం

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 16

(యు. ఎన్. ఐ.)

భారతదేశానికి ఒకటిన్నర కోట్ల రూపాయల నార్వే రుణ సహాయ ఒప్పందంపై నేడు ఇక్కడ సంతకాలు జరిగాయి.

భారతదేశం తరపున ఆర్థికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వై. టి. షా, నార్వే తరపున ఢిల్లీలోని నార్వేరాయబారి హోకాన్ నార్డ్ ఒప్పందంపై సంతకాలు చేసారు.

మత్స్య పరిశ్రమకు సంబంధించిన పరికరాలు, విడిభాగాలు, చేపలవేటలో ఉపయోగించే పడవలు మొదలైన వస్తువులను కొనడానికి ఈ రుణాన్ని వినియోగిస్తారు.

హెచ్. ఎస్. సి. దొంగ సర్టిఫికెట్ల జారీ కేసు విచారణ సమాప్తం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, సెప్టెంబర్ 16

హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్లు అమ్ము వేయడానికి బ్లాకు తయారుచేసుకొని, పరీక్షలో తప్పిన విద్యార్థులను మోసం చేస్తున్నాడని వహీదుద్దీన్ అనే వ్యక్తిపై కేసు విచారణ సికిందరాబాద్‌లోని నాలుగవ అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి గురువారంనాడు పూర్తిచేశారు.

ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించగా అస్లాక్ ప్రింటింగ్ ప్రెస్ మేనేజర్ గులాం జిలానీవద్ద ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రాజారెడ్డి హెచ్. ఎస్. సి. బ్లాకును స్వాధీనం చేసుకున్నట్టు, ఈ ప్రెస్‌లోనే హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్లు అచ్చువేసినట్లు తెలియవచ్చింది.

అంతే కాకుండా ఈ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ హైదరాబాదులోని సైదాబాదులో ఉజాలేషా దర్గాదగ్గరఉన్న వహీదుద్దీన్ ఇంటిలో దొంగ హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్లు, ముల్టిపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూల్ రికార్డుల, బదిలీ సర్టిఫికెట్లు, రాష్ట్రేతర విద్యాబోర్డు అధికారుల సంతకాలు గల కాగితాలు పట్టుబడినట్టుకూడా తెలిసింది.

నిందితుని పక్షాన న్యాయవాది శ్రీ ఎ. కృష్ణమాచార్ వాదించారు. ప్రభుత్వంపక్షాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎం. ఎస్. రామలింగం వాదించగా శ్రీ కృష్ణారావు ఆయనకు సహాయకుడుగా

క్షయవ్యాధి పీడితుని ఆత్మహత్య

కొత్తగూడెం, సెప్టెంబరు 16

వీరలింగం అను 30 ఏళ్ళ వ్యక్తి చాలా కాలంగా క్షయవ్యాధితో బాధపడుతూ సింగరేణి కాలరీస్ ఆసుపత్రిలో చికిత్సపొందిడిస్‌చార్జి చేసిన మరుసటి దినమే కాలరీస్ మెయిన్ ఆసుపత్రివద్ద గల ఓవర్ బ్రిడ్జి మీదనుండి దూకడంతో తలకు బలమైన గాయాలు తగిలివెంటనే మరణించాడు.

స్థానిక రెండవ పోలీసు టౌనువారు శవపంచాయతీ జరిపి మృతకళేబరాన్ని మృతుని బంధువులకు అప్పగించారు.

దక్షిణాది రాష్ట్రాల గనులశాఖ మంత్రుల సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16

నాలుగు దక్షిణాది రాష్ట్రాలగనులు పరిశ్రమల శాఖ మంత్రులు ఇక్కడ ఈ నెల 12 వ తేదీను జరిగే గనుల పరిశ్రమ విషయాల సమావేశానికి హాజరౌతారు.

ఉక్కు పరిశ్రమ, గనుల శాఖ కేంద్ర మంత్రి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి శ్రీ కె.వి. నారాయణరెడ్డి ఈ సమావేశంలో పాల్గొనడానికై ఈ నెల 20 వ తేదీన ఇక్కడనుండి ఉదక మండ

ఉద్యోగం కోసం దొంగ సర్టిఫికెట్టు చూపిన విద్యార్థి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ సెప్టెంబర్ 16

ఉద్యోగం సంపాదించడానికి హెచ్. యస్.సి. దొంగ సర్టిఫికెట్టును దాఖలు చేయడం ద్వారా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి అధికారులను మోసగించ యత్నించినట్టి వీరయ్య అనే విద్యార్థిని పదాదిలోపల నిర్బంధనల వదయతోన వదలించిగా సికిందరాబాద్ మూడవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోరస్థల ప్రొబేషన్ చట్టంక్రింద మందలించి వదలి వేశారు.

శ్రీ రాములు వీరయ్య పక్షాన వాదించారు.

విద్యాసాగర్, వహీదుద్దీన్లపై ఆరోపించిన మోసం కేసు యుజవు కానందువల్ల, న్యాయమూర్తి వారిని వదలివేశారు. వీరి పక్షాన శ్రీయుతులు బి. రామచందర్, ముళ్యాలు వాదించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎం.ఎస్. రామలింగం, శ్రీ కృష్ణారావు ప్రాసిక్యూషన్ పక్షాన వాదించారు.

రోజుకు 5 పైసలకూలి

నాగపూర్, సెప్టెంబర్ 16 (యు.ఎన్.ఐ)

బికనీర్ జిల్లాలో కరువు నివారణ పనులకు నియమించిన కూలివనివారికి అత్యంత తక్కువ రేటుపై కూలి ఇస్తున్నందుకు నిరసనగా నేడు రాజస్థాన్ విధానసభలోనుండి ప్రతిపక్ష సభ్యులు యావన్మంది వాకౌట్ చేశారు.

ప్రభుత్వం నిర్ణయించిన రేటుకన్న తక్కువగా, కూలివనివారికి ఐదు పైసల మొదలు 20 పైసల వరకు మాత్రమే ఇస్తున్నారనివారు పేర్కొ[illegible]

ఈమె కోసము మాత్రమే మేమున్నాము

రాధమ్మ అలాగే అనుకొంటారు. మేము కోరుకొనేది అదే. ఆమెకు సాయపడటకు మేము కాయకష్టం ప్రయత్నించేము. ఆమె పెళ్లి చేసుకొందును ఉద్యోగమునకు రాజీనామా యిచ్చినపుడు, ప్రావిడెంట్ ఫండును మా ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీములో వేయమని సలహాయిచ్చేము. తరువాత, ఆమె ఒక కుట్టు మెషీన్ కొనుక్కొందామను కొంటే, మా రెకరింగ్ డిపాజిట్ స్కీమును గురించి చెప్పేము. దానిలో ఆమె సులభమైన నెలసరి వాయిదాలలో డబ్బు నిలవచేసుకొని తక్కువ కాలంలో మెషీను కొనుక్కొంది. పరే, ఆమె నగలన్నీ యింటి దగ్గర దాచుకొందుకు భయపడుతూంటే, మా దగ్గర ఒక సేఫ్ డిపాజిట్ లాకరును అద్దెకు తీసుకొన్నాము. ఇంక యిప్పుడు, రాధమ్మకు ఏ సమస్య ఉన్నా, మా సలహాను తప్పక తీసుకొంటుంది. మేమూ వరియైన దారి చూపిస్తాము. కనుక రాధమ్మ ఆమె కోసము మాత్రమే మేమున్నామని అనుకొంటుంది. ఆమె ఒక్కరే కాదు, మా ఖాతాదారులందరూ కూడా అలాగే అనుకొంటారు! (కాదంటారా? మీరూ మా ఖాతాదారులయి చూడండి)



ఏరినంపదలకు అక్షయపాత్ర

దీ బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము: 1908) రిజిస్టర్డ్ ఆఫీస్: మాండ్వి, బరోడా

భారతదేశములో మరియు విదేశములలో 300 పైగా బ్రాంచీలు కలవు

వజ్రోత్సవము – 1908 - 1968

నేడే చూడండి నేడే చూడండి

సుభాష్ - ముషీరాబాద్

రోజూ 2 ఆటలు: 6-00 9-30

రేచుక్క - పగటిచుక్క

ఎన్.టి. రామారావు ఎస్.వి. రంగారావు నాగేశ్వరరావు. రాజనాల, నాగయ్య, రేలంగి, జానకి, కన్నాంబ

నేడే చూడండి నేడే చూడండి

పి.వి.ఐ.ఎస్.ఎమ్ పిక్చర్స్

భట్టి విక్రమార్క

(కొత్త ప్రింటు) తెలుగు

ఎన్.టి. రామారావు, ఎస్.వి. రంగారావు అంజలి రేలంగి

నోబుల్ - మలేపల్లి-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3.00, 6.00, 9.30

విజయవంతంగానడుస్తున్న 8వ సంయుక్తవారం



దీపక్ - హైదరాబాద్ అంజలి - సికిందరాబాద్

రామా - వరంగల్ అశోక్ - నిజామాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి నేడే చూడండి



బసంత్ సాగర్ మినర్వా

హైదరాబాద్ హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

రాజరాజేశ్వరి సుందర్ రమేష్

వరంగల్ ఖమ్మం నిజామాబాద్

20-9-68 శుక్రవారం ఉదయం ఆటతో

గొప్ప విడుదల



దర్శకత్వం: ఎ.వి. రామన్ సంగీతం: గోవర్ధన్ పాటలు: అనిసెట్టి

కె.ఆర్. విజయ, నగేష్ జయశంకర్ విజయలలిత రమాప్రభ మనోహర్

కమల్ - హైదరాబాద్ చిత్రాణి - సికిందరాబాద్

సరోజ్ ప్రభాత వెంకటలక్ష్మి

వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్

—పూర్ణాపిక్చర్స్ రిలీజ్

అప్సర (హైదరాబాద్)

(లాల్ దర్వాజ)

గురువారం వరకు

రోజూ ఉ. 11-30 ఆట

'మహాకవి కాళిదాస్'

నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, శ్రీరంజని.

ప్యాలెస్

రోజూ మధ్యాహ్నం

12-00 గంటల ఆట

లక్ష్మీ ప్రొడక్షన్స్

ఖైదీ కన్నయ్య

కాంతారావు జమున రాజనాల రేలంగి

కపుల్ హైదరాబాద్

నేటి నుంచి

ఉదయం 11-30 గం

పరమ యోగి

తా: యన్.టి. రామారావు గుమ్మడి కృష్ణకుమారి లీలావతి వగైరా

జయప్రదమైన

8వ సంయుక్త వారం



దిల్ షాద్ చిత్రాణి

హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి



విజయలక్ష్మి జగత్

(అమీరుపేట) (హైదరాబాద్)

సత్యా - (అల్వాల్)

రోజూ 3 ఆటలు:

2 30, 6-00, 9-30

నేడే చూడండి

జెమిని వారి

భలే కోడళ్లు

కథ దర్శకత్వం: కె. బాలచందర్

దర్శకత్వం: కె బాలచందర్

ఎస్.వి. రంగారావు జానకి. కాంచన, జయంతి, నాగభూషణం, రామకృష్ణ, చలం, నవ్వు, వాణిశ్రీ

అలంకార్ - సికిందరాబాద్

రోజూ 3 ఆటలు:

3 00, 6.15, 9.30

వరుణుని ప్రీతికై వర్తకుల దేహశుద్ధి

జైపూర్, సెప్టెంబర్ 16 పి.టి.ఐ. ఉదయపూర్ జిల్లా ఝూదోల్ సబ్ డివిజన్‌లోని రెండు గ్రామాలలో దుకాణాలు లూటీ చేసూ వర్తకులపై దెబ్బ తీసుకొంటున్న గిరిజన ప్రజా సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు మొన్న కాల్పులు జరపవలసి వచ్చింది.

భిల్లు తెగకు చెందిన ఈ గిరిజనులు వర్తకులకు "సరిగా దేహశుద్ధి" చేసి వర్షాలు కురుస్తాయనే మూఢ విశ్వాసంతో దుకాణాల లూటీకి తలపడినట్లు అధికారులందా రా అందిన సమాచారం తెల్పుతున్నది.

కొందరిని కొట్టి చితకారనీ, రెండు గ్రామాలలో పరిస్థితి అదుపులోకి వచ్చినదని ఆ వార్త తెల్పుతున్నది.

గిల్ తో సోహన్ సింగ్ పోటీచేసే యోచన

జలంధర్ సెప్టెంబర్ 16 (యు.ఎన్.ఐ) పంజాబ్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికలలో పంజాబ్ నిధానసభకు ధర్మకోట నియోజకవర్గం నుండి మాజీ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్ తో పంజాబ్ శాసనసభ నియోజకవర్గానికి వచ్చి పోహన్ సింగ్ బస్సీ పోటీ చేయవచ్చునని తెలుస్తున్నది. శ్రీ గిల్ అకాలీదళ్‌ను చీల్చి వెళ్లి కొత్త పార్టీని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి అయినారు.

ఈ స్థానానికి పోటీ చేయాలని అక్కడి సంఘటనలోని పార్టీలు శ్రీ బస్సీని కోరినట్లు తెలుస్తున్నది.

గత జనరల్ ఎన్నికలలో ఈ స్థానము నుండి మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ గెలిచిన నియోజకవర్గం నుండి కూడా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.

స్వీడన్ ఎన్నికలలో సోషల్ డెమోక్రటిక్ పార్టీకి మెజారిటీ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 16 (యు.ఎన్.ఐ) స్వీడన్ జనరల్ ఎన్నికలలో అధికార పక్షమైన సోషల్ డెమోక్రటిక్ పార్టీకి మెజారిటీ లభించినది.

పూర్తిగా ఫలితాలింకా వెలువడలేదు. సోషల్ డెమోక్రటిక్‌లకు ఇప్పటికే 11 స్థానాల మెజారిటీ లభించినది. కమ్యూనిస్టు పార్టీ ఓట్లు తగ్గిపోయినవి.

కడప జిల్లాకు మూడు కోట్ల సహాయం

రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు హామీ

కడప, సెప్టెంబర్ 16 పి.టి.ఐ. కడప జిల్లాలో కరవు పరిస్థితిని ఎదుర్కొనడానికిగాను మూడు కోట్ల రూపాయలు కావాలన్న జిల్లా అధికారుల కోరిక న్యాయమైనదని ఈ మొత్తాన్ని ఇచ్చేటట్లు ప్రభుత్వాన్ని ఒప్పించగలనని రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు నేడు ఇక్కడ అన్నారు.

కడప జిల్లాలో పర్యటన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రాజు పై విధంగా అన్నారు.

అనావృష్టి వల్ల కడప జిల్లాలో గ్రామాల ఆర్థిక పరిస్థితులు ఘోరంగా దెబ్బతిన్నవని, ప్రజలకు చౌకగా ఆహార ధాన్యాలను సరఫరా చేసేందుకు చౌక దుకాణాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితులు ముఖ్యంగా తీవ్రంగా ఉన్న ప్రాంతాలు... (illegible) ...కేంద్రం నుండి 42 కోట్ల సహాయం పొందడంకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ రాజు చెప్పారు.

అర్చకులకు ని యమావళి

భద్రాచలం, సెప్టెంబర్ 16 పి.టి.ఐ. యస్. యన్.

రాష్ట్రంలోని దేవాలయాలలో అర్చకులు దిగ... (illegible) ...క్రమశిక్షణా నియమావళిని ప్రభుత్వం రూపొందించినది.

అర్చకులు నిత్య స్నానం చేసి మడి వస్త్రాలు ధరించి ఆగమ శాస్త్రంలో నిర్దేశించిన రీతిలో పూజాదికాలు నిర్వహించాలని, పిలక, యజ్ఞోపవీతం విడిగా కలిగి ఉండాలని, జాబాల వేషం ధరించరాదని, చుట్టలు, బీడీలు, సిగరెట్లు త్రాగరాదని, మత్తు పదార్థాలు మద్యపానీయాలు సేవించరాదనీ దేవాదాయ శాఖ వారు రూపొందించిన నియమావళిలో నిర్దేశించారు.

ఉ.ప్ర. గ్రామంలో కాల్పుల సంఘటనపై న్యాయ విచారణ

ప్రభుత్వానికి ఎస్.యం. జోషి డిమాండ్

పాట్నా, సెప్టెంబర్ 16 పి.టి.ఐ. ఉత్తర ప్రదేశ్ లఖీంపూర్ గ్రామంలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని ఎస్.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ ఎస్.యం. జోషి డిమాండ్ చేశారు.

గత గురువారం నాడు ఆ కాల్పుల సంఘటన జరిగిన విషయం పాఠకులకు విదితమే.

సెప్టెంబర్ 12 తరగతి చెందిన... (illegible) ...అమానుషమైన అత్యాచారాలకు పాల్పడినట్లు కూడా తెలిసినదనీ ఇక్కడ పత్రికావిలేకరులతో ప్రకటించారు.

ఆ సంఘటన విషయం... (illegible) ...పోలీసులు ఏదో కక్ష సాధింపు పద్ధతులను అవలంబిస్తున్నట్లు కనిపిస్తున్నదని గాయాలపాలైన వారిపై కాల్పులు జరిపిన అత్యాచారాలను మాత్రమే ఆ సంఘటనతో పోలిస్తే, పోలీసులకు ఏదో వినిపించ బుద్ధిపుట్టినట్టు కనిపిస్తున్నది. దానిని చక్కదిద్దడం అవసరమని శ్రీ జోషి అన్నారు.

జోర్డాన్ హద్దుల రక్షణకు సంఘటితంగా అరబ్ దేశాల చర్య

కైరో, సెప్టెంబర్ 16 రాయిటర్. అరబ్ సోషలిస్టు జాతీయ యూనియన్ జాతీయ సదస్సులో మాట్లాడుతూ ప్రెసిడెంట్ నాసర్ మధ్యప్రాచ్య పరిస్థితిని గూర్చి వివరించారు.

అరబ్ దేశాలన్నీ కలిసి సంఘటితంగా జోర్డాన్ సరిహద్దులకు పటిష్టం చేసుకొని, శత్రువును అక్కడే దెబ్బకొట్టాలని ఆయన అన్నారు. ఈజిప్టు సేనలను పటిష్టం చేయడానికి గల కొన్ని చర్యలను కూడా ఆయన వివరించారు.

ఆకాశవాణి

బుధవారం 18-9-1968

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
62.50 మీ 4800 కిలోసై
ఉ. 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ. 8-00 నుండి 8-30 వరకు
42.02 మీ 7140 కిలోసై
మ 11-45 నుండి 12-05 వరకు
మ 12-30 నుండి సా.2-30 వరకు
62-50 మీ 4800 కిలోసై
సా. 5-55 నుండి రా. 10-40 వరకు

ఉ. 6-30 వందేమాతరం, 6-40 త్యాగరాజ కీర్తనలు ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 షేక్ లాల్ సాహెబ్, నాదస్వరం 7-45 సంకీర్తనం 7-55 కార్యక్రమ వివరాలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 టి.టి. సీత 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసారసమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా. 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమము హైదరాబాదు, కడపలు మాత్రమే 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట 7-30 చిత్రసీమ 7-45 లంబాడి వాతావరణం ప్రసంగం పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి -8-00 నృత్య నర్తకి నాటిక రచన డా. ఎమ్. వీరభద్రరావు శ్రీ 8-30 వాద్యసంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 నుండి రికీ 9-45 లలిత సంగీతం, "షేక్ మహబూబ్" 10-00 టి. టి. సీత 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 జనగణమన ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ 900 కిలోసై
సా. 5-55 నుండి రా. 10-40 వరకు
శనివారములు మాత్రము
సా. 5-55 నుండి రా. 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ 930 కిలోసై
సా. 5-55 నుండి రా. 10-40 వరకు

హైదరాబాద్-బి

(288 మీ 1050 కిలోసై)

మ. 2-00 చిత్రపట పేరు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగంసంగీత్ ఎస్.జి. రాజకుమారి 2-30 ఉన్నత పాఠశాలలకు ఉర్దూ 2-50 సుగం సంగీత్ ఎస్.బి. రాజకుమారి 3-00 ప్రసార సమాప్తి.

సా. 7-30 అంతర్జాతీయ మాట్యూల్ శంకరరావు, వయొలిన్, సితార్ యుగళం 8-30 సుగం సంగీత్ 8 45 జానపద గేయాలు 9-00 చిత్రపట పే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ. 6-00 వందేమాతరం, భక్తిరంజని, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 గ్రామస్థులకు 6-50 పాటలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత పాఠము 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా. 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్య బృందం 6-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు 6-45 తెలుగుపాట 7-00 తెలుగులో వార్తలు 7-15 పాటలు 7-45 ముఖ్య ప్రకటనలు 8-00 నృత్య నర్తకి నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 చిత్రతరంగిణి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 లలిత సంగీతం కె. వరహాలు 10-00 చెంబై వైద్యనాథ భాగవతార్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

TIVOLI



సెప్టెంబర్ 27న విడుదల

JAMES BOND DOES IT EVERYWHERE!

"THUNDERBALL"

PANAVISION TECHNICOLOR UNITED ARTISTS

అడ్వాన్స్ బుకింగ్ కు 2 రోజుల గడువు మాత్రమే గలదు

నేడు: "CAPRICE"

2 ఆటలు 6-30, 9-30

నేటి నుండి

రవీంద్ర భారతి

హైదరాబాద్

జనసంబంధ శాఖామాత్యులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సమక్షంలో గొప్ప ఇంద్రజాల ప్రదర్శనం

కన్నన్ మిస్టరీ మరియు 1001 వినోదములు చూచి ఆనందించండి

ప్రపంచ ఖ్యాతి గాంచిన ప్రముఖ మెజీషియన్



కె. లాల్

మరియు

అతని

మాయాజాల్

ప్రేక్షకులు థియేటర్ మార్పును గమనించండి

నేటినుండి మా ప్రదర్శనలు గాంధీభవన్ నుండి రవీంద్ర భారతికి మార్చుచున్నాము

రోజూ ఒకేఆట: రాత్రి 7-00 గంటలు

నిరాశ చెందక ముందుగా మీ సీట్లను బుక్ చేసుకోండి

ఉదయం: 9-00 నుండి

మధ్యాహ్నం 12-00 గంటలు

సాయంత్రం: 4-00 నుండి

6-00 గంటలు

ప్రతిరోజూ ప్రేక్షకులకి థియేటర్ ప్రక్కనే హోవుతున్నది

హాన్స్ పిక్చర్స్ సమర్పిస్తున్నారు

నేడే చూడండి నేడే చూడండి

రామానందసాగర్స్

ఆంఖే (ఈస్ట్ మన్ కలర్)

ధర్మేంద్ర మాలాసిన్హా కుమ్‌కుమ్. సుజిత్ కుమార్, మహమూద్

ప్యాలెస్ ఆజాద్ ప్రకాష్ లిబర్టీ

హైదరాబాద్ హైదరాబాద్ హైదరాబాద్ హైదరాబాద్

కల్పన - కాచిగూడ మనోహర్ - సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-45 6-15 9-30

రీగల్ - వరంగల్ ప్రకాష్ - గుల్బర్గ రఘువీర్ చిత్రమందిర్ - వర్ధని మరియు ఇతర ముఖ్యమైన జిల్లా కేంద్రాలలోను

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!

ప్రభాత్ రీగల్ అప్సర

హైదరాబాద్ హైదరాబాద్ లాల్ దర్వాజ

రోజూ 3 ఆటలు 2-30 6-00 9-30

రాజేశ్వర్ - సికింద్రాబాద

రోజు 4 ఆటలు 11-00 2-30 6-00 9-30

గమనిక: కాంప్లిమెంటరీలు చెల్లనేరవు

—ఉషారిలీజ్—

భయమా?

వలదు!

ధైర్యంగా - మీరు ఇంటిల్లిపాదినీ తీసికెళ్లి చూపించి, చూసి, మళ్లీ చూసి, చూపించి, మళ్లీ మళ్లీ చూపించి చూసి ఆనందించతగ్గది

శ్రీగణేష్ పిక్చర్స్

బంగారు పిచిక

సంగీతం: మహదేవన్

రచన: రమణ

దర్శకుడు: బాపు

శ్రీకళింగ్

KE

అశోక్ అజంతా

హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: ఉ 3-15, 6-45, 9-30

శ్రీనివాస పిక్చర్ ప్యాలస్ వరంగల్

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nanda gopal L.M.E.E. Editor: Gora Sastry